జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 29 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 65 | పేజీలు : 12 వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

# అమరావతికి చట్టబద్దత



## ఏపీ శాసనసభ ఆమోదం

- తీర్మాన ప్రతిని కేంద్రానికి పంపిన శాసనసభ
- రాజధానికి రైతులు ఇచ్చింది భూములు కాదు రాష్ట్రానికి భవిష్యత్తు

**అమరావతి**

అమరావతికి చట్టబద్ధత కోసం కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానానికి ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా అమోదించింది. ఇందు కోసం శనివారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించారు. ఇందు లో భాగంగానే విభజన చట్టం సెక్షన్–-5(2)ను సవరించాలని కోరుతూ ఎట్ అమరావతి అనే పదాన్ని చేర్చాలంటూ అసెంబ్లీ తీర్మానం. సీఆర్డీఏ నోటిఫై చేసిన ప్రాంతాలకు కూడా రాజధాని పరిధి వర్తింప చేసేలా చట్ట సవరణ కోరుతూ తీర్మానం. రాజ్యసభ ఛైర్మన్, లోక్ సభ స్పీకర్, కేంద్ర హోమ్ మంత్రికి అమరావతిని రాజధానిగా చట్టబద్దత కోరుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పంపారు. అదేవిధంగా తీర్మానం కాపీలను కేంద్ర హోం - మిగతా3లో



## వైఎస్సార్సీపీ మళ్లీ రాదు వచ్చినా ఏం చేయలేదు

- రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు
- ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది
- అమరావతి తీర్మానంపై అసెంబ్లీలో మాట్లాడిన పవన్ కల్యాణ్

**అమరావతి**

భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని మార్చిన తెలుగువారికి ఇప్పుడు శాశ్వత రాజధాని రూపం లేకపోవటం బాధాకరమని ఉపము ఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అమరా వతి తీర్మానంపై మాట్లాడిన పవన్ కల్యాణ్, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నుంచి అమరావతికి జగన్ చేసిన అన్యాయం వరకూ వివరించారు. ప్రభుత్వం మారిన తర్వాత అమరావతిపై - మిగతా3లో

### పొరపాటున ఏ తుగ్లక్ వచ్చినా

## అమరావతిని మార్చలేరు


- రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయి
- కియా పరిశ్రమ వచ్చాక అనంతపురం ఐదో స్థానంలోకి వచ్చింది
- హార్టికల్చర్ ద్వారా రాయలసీమ అభివృద్ధి



**అమరావతి**

భవిష్యత్తులో ఏ తుగ్లక్ లాంటి వ్యక్తి వచ్చినా రాజధానిగా అమరావతిని మార్చలేని విధంగా రక్షణ కల్పిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా అన్ని జిల్లాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అమరావతిపై నేటి తీర్మానం ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు శాస్వత పునాది వేసి, వారి ఆశలకు రెక్కలు తొడుగుతోందని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే సమావేశం అంటూ జై అమరావతి అని సభలో లోకేశ్ నినదించారు. ఏపీకి, అమరావతికి జగన్ అనుకూలమో వ్యతిరేకమో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలు కొనసాగుతూ, అభివృద్ధిని కూడా కొనసాగిస్తాయని కానీ వైఎస్సార్సీపీ మాత్రం రాష్ట్రాన్ని తీవ్రంగా విధ్వంసం చేసిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, ముఖ్యంగా జెన్‌జీ తరం గుర్తించుకోవాలని సూచించారు. జగన్ ఉంటే ఏపీకి రామని పెట్టుబడిదారులు చెబుతున్న విషయాన్నీ యువత గమనించాలన్నారు. రాజధానిగా అమరాతిని అభివృద్ధి చేయడంతో పాటు అన్ని జిల్లాలను - మిగతా3లో

## డబుల్- ఇంజిన్ విధానం ద్వారా ఇది సాధ్యం!



- పశ్చిమాసియా ఉద్రిక్తతలను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోంది
- నోయిడా ఫేజ్-1 విమానాశ్రయాన్ని ప్రారంభించిన మోదీ
- యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని హామీ
- "సమాజ్‌వాదీ పార్టీ నోయిడాను దోపిడీకి ఏటీఎంలా మార్చింది
- కానీ నేడు బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీ అభివృద్ధికి చోదక శక్తిగా మారుతోంది



## దీదీ చేసేవన్నీ 'విక్టిమ్ కార్డ్' రాజకీయాలు

- టీఎంసీ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్ విడుదల చేసిన అమిత్ షా
- మమతా బెనర్జీ బాధితురాలిగా నటిస్తున్నారంటూ ఎద్దేవా

## తమిళనాడులో డీఎంకే 164, కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ

- ఇతర మిత్రపక్షాలకు 42 సీట్లు కేటాయింపు
- 164 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన డీఎంకే





## కశ్మీరీ పండిట్ల భూములను తిరిగి వారికే ఇచ్చేశాం

- కశ్మీరీ పండిట్ల 466.15 ఎకరాలకు కబ్జాల నుంచి విముక్తి
- కబ్జా చేసిన వారిపై ఎఫ్ఐఆర్‌ల నమోదు
- అసలైన హక్కుదారులకు అప్పగింత

## అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్



- 'తొలి ముద్ద'ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌ను ప్రారంభించిన సీఎం
- రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనున్న ప్రభుత్వం
- అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ 'తొలి ముద్ద'ను ప్రభుత్వం ప్రారంభించింది. అసెంబ్లీ కమిటీ హాల్?లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీమ్?లో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులకు రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా ప్రభుత్వం అందించనుంది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌కు మొబైల్ ఫోన్‌లను రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతా - మిగతా3లో



## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏఐ టెక్నాలజీ

- అనర్హులను ఇట్టే పట్టేస్తోందిగా
- కామారెడ్డి జిల్లాలో 12,021 ఇళ్లు మంజూరు
- జాబితాలో వంద మంది అనర్హులు
- బోగస్‌లకు చెక్ పెట్టేందుకు ఏఐ వాడకం
- గతంలో లబ్ధి పొందినవారికి మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్**

పేదవారి కోసమని అమలు చేసిన ఇంది రమ్మ ఇళ్ల పథకాన్ని కొంతమంది దుర్వినియోగం చేస్తున్నారు. తమకు ఇళ్లు లేదని చెప్పి అధికారుల కళ్లు గప్పి వారి పేరిట ఇళ్లు మంజూరు అయ్యేలా చేసుకున్నారు. దీని ద్వారా అర్హులైన వారికి ఈ పథకం అందకుండా పోతుంది. - మిగతా3లో

# అక్రమ మైనింగ్‌లపై సభలో దుమారం

- సీబీసీఐడీ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి
- మైనింగ్ అంశంపై దద్దరిల్లిన శాసనసభ
- అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి
- 2014 జూన్ నుంచి మైనింగ్‌పై విచారణకు ఆదేశిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటన
- పద్దులకు శాసనసభ ఆమోదం
- "అక్రమ మైనింగ్ విచారణకు ఈ ప్రభుత్వం సిద్ధం
- గంగుల కమలాకర్, వద్దిరాజు రవిచంద్ర మైనింగ్‌పై విచారణ జరిపించేందుకు సిద్ధం



**హైదరాబాద్**

మైనింగ్ అంశంపై శాసనసభ దద్దరిల్లింది. పద్దులపై చర్చలో భాగంగా గనుల అంశంపై హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిం చారు. పొంగులేటిని ఉద్దేశిస్తూ హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మండిపడిన మంత్రులు పదేళ్ల అక్రమాలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ సభ్యులు వెల్‌లో బైఠాయించి నినాదాలు చేపట్టగా ఈ క్రమంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. 2014 జూన్ 2 నుంచి అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. పద్దులపై చర్చలో భాగంగా అసెంబ్లీలో మైనింగ్ అంశం తీవ్ర దుమారం రేపింది. - మిగతా3లో

## ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వ నిర్ణయం

- మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను సమీక్షించామన్న సీఎం రేవంత్ రెడ్డి
- మెట్రో ఫేజ్–2బీ 86.1 కి.మీ మేర నిర్మాణం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాం

# ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్ మెట్రోరైలును ప్రభుత్వం తీసుకునేందుకు ఉద్దేశించిన తీర్మానాన్ని శాసన సభ ఆమోదించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులు తొలగించేందుకే ప్రభుత్వం మెట్రోరైల్‌ను స్వాధీనం చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్టు తీర్మానం పెట్టిన తర్వాత వివరించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులపై సమీక్షించామని అన్నారు. ప్రస్తుతం 69 కి.మీ. మెట్రో నిర్మాణం జరిగిందని చెప్పారు. మెట్రో ఫేజ్-2ఏ కింద 76.4 కి.మీ, మెట్రో ఫేజ్-2బీ కింద 86.1 కి.మీ మేర నిర్మాణం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. మెట్రో విస్తరణపై సీఎం అసెంబ్లీలో ప్రసంగించారు.



"మెట్రో విస్తరణ జరగాలంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి విస్తరించాలి. విస్తరణకు అవసరమైన విధివిధానాలను, కార్యాచరణను ముందుకు తీసుకువెళ్లాలి అంటే ఫేస్-1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అయ్యాయి. అందుకోసం మెట్రో-1 ఎల్ఎన్ టీ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటానికి అవసరమైన తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టాను. సభ్యులందరినీ ఏకాగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ఫేస్-2 విస్తరణకు త్వరగా ఆమోదం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కృషి చేయాలని కోరుకుంటున్నాం" - రేవంత్ రెడ్డి, సీఎం

మెట్రో ఫేజ్-1 నుంచి వైదొలిగేందుకు ఎల్ అండ్ టీ ఒప్పుకుంది : మెట్రో ఫేజ్?-1 నుంచి వైదొలిగేందుకు ఎల్? అండ్ ?టీ అంగీకరించిందని మంత్రి శ్రీధర్?బాబు తెలిపారు. మెట్రో రెండో దశలో పాల్గొనాలని ప్రభుత్వం కోరిందని, మెట్రో ఫేజ్?-2ఏ, బీలో పాల్గొనేందుకు ఎల్?అండ్?టీ సుముఖంగా లేదని మంత్రి తెలిపారు. "మెట్రో రెండో దశలో పాల్గొనాలని ఎల్ అండ్ టీని ప్రభుత్వం కోరింది. మెట్రో ఫేజ్-2ఏ, బి పాల్గొనేందుకు ఎల్ అండ్ టీ సుముఖంగా లేదు. మెట్రో ఫేజ్-1 నుంచి వైదొలిగేందుకు ఎల్ అండ్ టీ ఒప్పుకుంది" - శ్రీధర్?బాబు, మంత్రి

# అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

-మొదటిపేజీ తరువాయి

దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని గుర్తు చేశారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్?కు ప్రాధాన్యత ఇచ్చారని, దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉందని, కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రారంభించామని పేర్కొన్నారు.

### ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తాం

ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా, అమలు చేయాల్సింది అంగన్‌వాడీ టీచర్లు మాత్రమేనని, అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని, వారికి పౌష్టికాహారం అందించాలని కోరారు. అంగన్?వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందన్న ఆయన, ఆ శాఖ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని, ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా వారి సమస్యలనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

### అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు

ఈ క్రమంలోనే అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో



ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని, పౌష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. భవిష్యత్?లో అవే అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయని అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు.

"దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉంది. కానీ పౌష్టికాహారం అందట్లేదు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోంది. అంగన్?వాడీ సిబ్బంది సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్?వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించాలి. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుంది. పౌష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయి"

# అమరావతికి చట్టబద్ధత..

-మొదటిపేజీ తరువాయి

కార్యదర్శి, ఏపీ సీఎస్ కు పంపిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణ బాధ్యతను పార్లమెంటు తీసుకుంటుందని ప్రధాని భరోసా ఇచ్చారు. రైతులు ఇచ్చింది భూములు కాదు రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారు. సెల్ఫ్ సస్టైన్ ప్రాజెక్టుగా అమరావతి నిర్మితం అవుతుందని చెప్పాం.. అదే జరిగి తీరుతుంది. రాజధాని వల్ల ఏం జరుగుతుందనే వ్యక్తులు హైదరాబాద్ నుంచి ఏడాదికి 1.05 లక్ష కోట్ల మేర వస్తున్న ఆదాయం చూడాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రాంతంగా అమరావతి ఉంటుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి. 2019లో ఒక్కఛాన్స్‌తో ప్రజావేదిక కూల్చి విధ్వంస పాలన మొదలు పెట్టారు. 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది. రైతులపై ఉక్కు పాదం మోపారు, కేసులు, బూట్లు, లాఠీలతో తన్నులు, అడ్డగోలు కేసులు, కీచకపర్వం చేశారు. శాసన మండలిలో సెలెక్ట్ కమిటీతో బిల్లు పాస్ చేయాలని చూశారు. అయినా హైకోర్టు కాపాడింది. ఈ తరహా పాలన తుగ్లక్ నిర్ణయం అని, పెట్టుబడులు రావని మీడియా పెద్ద ఎత్తున రాసింది. గత పాలనలో నేను, పవన్ కల్యాణ్ సహా అంతా బాధితులమే. కూటమిగా ఏర్పడి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. కేంద్రం రూ.15వేల కోట్లు తక్షణం అందించింది. అమరావతి పనులు రీస్టార్ట్ చేశాం. 2028కి పనులు అన్నీ పూర్తి చేసి అమరావతికి ఓ షేప్ తీసుకువస్తాం. 2027 నాటికి ట్రంక్ రోడ్లు, లేఅవుట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు పూర్తి అవుతాయి. రూ.56 వేల కోట్ల విలువైన 91 పనులు వేగంగా జరుగుతున్నాయి. వైసీపీ బుద్ధి ఇంకా మారలేదు. అవే కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. రాజ్యాంగంలో రాజధాని అనే పేరే లేదంటారు. వీళ్లకు ఓ ప్రత్యేకమైన రాజ్యాంగం ఉందా? రాజారెడ్డి రాజ్యాంగాన్ని వీళ్లు అనుసరిస్తారు. దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే.

ఏపీకి ఒక్కటే రాజధాని.. అది అమరావతి మాత్రమే. అదే శాశ్వతం. రాజధానిని ఎవరూ టచ్ చేయలేరు, ఇంచ్ కూడా కదలదు. రాజధానిలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాని వచ్చిన సమయంలో ఓమారు, ఆ తర్వాత మరోమారు, రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నాను. అమరావతి ఆంధ్రప్రదేశ్ గుండె, ఆంధ్రప్రదేశ్ ఆత్మ, అమరావతి అందరిదీ అనేలా ఈ నగర నిర్మాణం చేస్తాం. హైదరాబాద్, అమరావతి రెండు నగరాలు అభివద్ధికి చిరునామాలుగా మారాలి. భవిష్యత్ నగరం అమరావతి, బ్లూ, గ్రీన్ నగరంగా ఇది నిర్మితం అవుతుంది. దేశం గర్వించేలా అమరావతిని నిర్మించి తీరుతాం. ఒకే రాజధాని అభివద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తాం. మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తాం, విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లు విస్తతంగా అభివద్ధి అవుతాయి. అమరావతి అజేయం, అమరావతి అద్భుతం, అమరావతితోనే తెలుగు వైభవం. ఈ తీర్మానానికి మద్దతు పలికిన అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# వైఎస్సార్సీపీ మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు

-మొదటిపేజీ తరువాయి

కక్ష గట్టిన జగన్ మహిళల్ని రోడ్లపైకి ఈడ్చారని ఆరోపించారు. మహిళలకు మద్దతుగా అమరావతి వెళ్తే ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్నారని తెలిపారు. అప్పట్లో అమరావతి చాలా ఆందోళనగా ఉండేదని గుర్తు చేశారు. చట్టసభలోని సభ్యులకే రక్షణ లేకపోతే బయటి ప్రజల పరిస్థితి గురించి ఏం చెబుతామని పవన్ ఆరోపించారు. జగన్ చేసిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అమరావతి ఏపీకి ఏకైక రాజధానిగా ఉంటుందని చెప్పామని, ప్రజలు అర్థం చేసుకుని కూటమిని గెలిపించారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే క్రమంలో అడుగు పడిందని తెలిపారు. చట్టసభలో ఇచ్చేది కేవలం హామీ కాదని, చిత్తశుద్ధితో అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి

భూమి ఇచ్చిన చిన్న రైతులతో పాటు మిత్తల్ వంటి పారిశ్రామికవేత్తలు కూడా స్థిరత్వం అడుగుతున్నారని, మనం ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పవన్ కల్యాణ్ గట్టిగా చెప్పారు. మనం ప్రాంతీయ భావనలు పక్కన పెట్టి ఆంధ్రా అని చెప్పుకుందామని, ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి అని బలంగా చెప్పాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఎవరికి డబ్బులు ముఖ్యం కాదని, ఎవరి ఆదాయమార్గాలు వారికున్నాయని చెప్పారు. నేరమయ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని, అప్పుడే ఏపీకి పెట్టుబడులు బలంగా వస్తాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



హైదరాబాద్ అభివృద్ధిని స్వయంగా చూశామని, చంద్రబాబుని అప్పుడు కొందరు విమర్శించినా ఇప్పటి తరం ఆనాటి పనుల ఫలితాన్ని అనుభవిస్తోందని వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ గతంలో ఉండేవని సైబరాబాద్ మాత్రం చంద్రబాబు సృష్టించిన నగరమని కొనియాడారు. ఇలాంటి నమ్మకంతోనే అమరావతి శాశ్వత రాజధాని అన్న తీర్మానానికి సంపూర్ణ మద్దతిస్తున్నట్లు చెప్పారు. "పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం వల్ల ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది. రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు, ఆంధ్ర వేరు అనే భావన లేదు తెలుగునేల అనే భావన ఉండేది. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవు. చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి, కార్యాలయాలు లేకపోయినా పనిచేశారు. టెంట్ వేసుకొని అయినా పని చేద్దామని చంద్రబాబు ఆశించారు.

ఏపీపై ఉన్న గౌరవం వల్లే 2014లో చంద్రబాబుకు మద్దతు ఇచ్చాను. చంద్రబాబు లాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటే బాగుంటుందని మద్దతు ఇచ్చాను. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33 వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక అమరావతిపై కక్ష కట్టారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైఎస్సార్సీపీ హయాంలో హింసించారు" అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

## అక్రమ మైనింగ్‌లపై సభలో దుమారం

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అనుమతులు లేకుండా క్రషర్స్ నడుపుతోందని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించి మైనింగ్ చేపడుతున్నా ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. రక్షకులే భక్షకులయ్యారని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తున్న అంశంపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు వ్యాఖ్యలను తప్పుపట్టిన మంత్రులు శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ పొంగులేటి పేరు ప్రస్తావించడాన్ని తప్పుపట్టారు. పదేళ్లలో ఇసుక, ఇతర మైనింగ్‌లో జరిగిన అక్రమాలపైనా నజర్ పెట్టాలని అమాత్యులు సూచించారు. మొత్తం వ్యవహారంపై శాఖాపరమైన విచారణ చేపడతామని గనుల శాఖ మంత్రి వివేక్ ప్రకటించారు.

### సీబీసీఐడీ విచారణకు ఆదేశం

మంత్రుల సమాధానాలతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ శాసనసభ్యులు అసెంబ్లీ వెల్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విజ్ఞప్తి చేసినా శాంతించకపోవటంతో జోక్యం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఘవ కన్‌స్ట్రక్షన్ సహా పదేళ్లలో అక్రమ మైనింగ్ చేపట్టిన సంస్థల అవినీతిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి పొంగులేటికి రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థతో సంబంధంలేదని సీఎం స్పష్టం చేశారు.

### నిరసన మధ్యే పద్దులకు శాసనసభ ఆమోదం

పద్దులపై చర్చ, మంత్రుల సమాధానం పూర్తయినట్లు ప్యానల్ స్పీకర్ ప్రకటించారు. 8 పద్దులకు శాసనసభ ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసన మధ్యే పద్దులకు ఆమోద ముద్ర వేసింది. 2025-26 అదనపు వ్యయ అంచనాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టారు. అనంతరం శాసన సభ రేపటికి వాయిదా పడింది.

"అక్రమ మైనింగ్ విచారణకు ఈ ప్రభుత్వం సిద్ధం. గంగుల కమలాకర్, వద్దిరాజు రవిచంద్ర మైనింగ్‌పై విచారణ జరిపించేందుకు సిద్ధం. నేరెళ్లలో ఇసుక అక్రమాలు, ఎస్సీలపై చేసిన దాడులపై విచారణ జరిపిస్తాం. గతంలో మైనింగ్‌శాఖను పదేళ్లపాటు కేటీఆర్ తను గుప్పిట్లోనే పెట్టుకున్నారు. ఇసుక మాఫియా, అక్రమాలకు పాల్పడింది బీఆర్ఎస్ నేతలు, వారి బంధువులే. దాడులు చేయించి వద్దిరాజు రవిచంద్ర వంటివారిని బెదిరించి దారిలోకి తెచ్చుకున్నారు. స్వయంగా హరీశ్‌రావు తమ్ముడు మహేశ్వర్‌రావు ఇసుక మాఫియా నడిపారు. హరీశ్‌రావు సోదరుడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారు. మేం నిజాయతీగా పనిచేస్తూ మైనింగ్ ఆదాయం పెంచాం. ఆదాయ పంపకాల్లో తేడాలు వచ్చి సొంత సోదరినే బయటకు పంపారు. సోదరుల వ్యాపారాలతో మంత్రి పొంగులేటికి ఎలాంటి సంబంధం లేదు"

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏఐ టెక్నాలజీ

-మొదటిపేజీ తరువాయి

దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఊరూరా ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఏఐ సాంకేతిక సహాయం చేస్తోంది. అనర్హులైన వారి పేర్లను ఇట్టే పసిగట్టేస్తుంది. ఈ విధంగా ప్రతి జిల్లాకు ఈ ఏఐని ఉపయోగిస్తున్నారు.

**కామారెడ్డిలో పరిస్థితి ఇలా :** కామారెడ్డి జిల్లాలో కొందరు వ్యక్తులు వారి పలుకుబడితో ఇళ్లు మంజూరు అయ్యేలా చేసుకుంటున్నారు. అయితే మొదట ఈ జిల్లాలో దాదాపు 675 మంది అనర్హులు ఉన్నట్లు ఏఐ ద్వారా తేలింది. అధికారులు వెంటనే వారి జాబితాను జిల్లాకు పంపించారు. జిల్లాలోని అధికారులు ఆ జాబితాను పరిశీలించి వారిలో 428 మంది లబ్ధిదారులు అనర్హులని తేల్చి నివేదిక ఇచ్చారు. మొత్తంగా చూసుకుంటే ఈ జిల్లాలో వంద మంది వరకు అనర్హులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటివరకు మొత్తం 12,021 ఇళ్లు మంజురయ్యాయి. వాటిలో ముగ్గుపోసినవి 10,222 ఉన్నాయి. బేస్?మెంట్? స్థాయి వరకు నిర్మించిన ఇళ్లు 2868 ఉన్నాయి. రూఫ్?స్థాయి వరకు కట్టినని 1007 ఇళ్లు. 333 ఇళ్లు స్లాబుస్థాయి వరకు పూర్తయ్యాయి. ఇక మొత్తానికే నిర్మించిన ఇళ్లు 292.

**గతంలో లబ్ధి పొందినవారికి మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు :** కేవలం ఇళ్లు లేని వారికోసమనే ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే ఇల్లు, కారు, ఇతర వాహనాలు ఉన్నవారు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. నిజానికి గ్రామస్థాయిలోని అధికారులు అన్ని చెక్? చేసి అర్హులైన వారి వివరాలు మాత్రమే పంపించాలి. కానీ క్షేత్రస్థాయిలో వేరేలా జరిగింది. కొందరు కమీటీ సభ్యులు చూసిచూడనట్టుగా వ్యవహరించారు. దీంతో ఇల్లు, కారు, ఇతర వాహనాలు ఉన్నవారు కూడా జాబితాలో కలిసిపోయారు. ఇక ఇలాంటి బోగస్?లకు చెక్? పెట్టేందుకు ప్రభుత్వం బిల్లులు జారీ చేసేటప్పుడు ఏఐని వాడింది. దీని ద్వారా ప్రతి గ్రామాన్ని జల్లెడ పట్టారు. ఇప్పటి వరకు ఏఐ పట్టుకున్న వారికి కార్లు, ఇళ్లు ఉన్నట్లుగా రికార్డుల్లో ఉంది. అయితే దీంట్లో గత ఇందిరమ్మ పథకంలో లబ్ధి పొందినవారే మళ్లీ తీసుకున్నట్లు తేలింది.

### అనర్హులుగా తేలిన వారి మొర ఇదే

ఏఐ సాంకేతికతను ఉపయోగించి ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులని తేల్చి చెప్పిన వారి మొర వేరేలా ఉంది. బోగస్ లబ్ధిదారులుగా తేలినవారంతా పేదవాళ్లమనే అంటున్నారు. వారికి ప్రస్తుతం ఇల్లే లేదంటూ అధికారులు ముందు మొత్తుకుంటున్నారు. జీవనోపాధి కోసమని కొంతమంది వాహనాలను ఉపయోగిస్తున్నారు. అవి వారి సొంత వాహనాలుగా ఏఐ గుర్తించింది. అలాగే మరికొంతమందికి పాత ఇళ్లు వారి పేరిట రికార్డుల్లో ఉండడంతో ఏఐ పట్టుకుంటోంది. కొంతమంది ఇందిరమ్మ ఇళ్లకోసమని శిథిలావస్థలో ఉన్న వాటిని కూల్చివేశారు. వారికి అనుకున్నట్టుగానే ఇల్లు మంజురైంది. కానీ ఇక్కడే వచ్చింది అసలు సమస్య. ఏఐ వారికి గతంలోనే ఇళ్లు ఉన్నట్లు చూపిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించటానికి క్షేత్రస్థాయిలో గమనించిన విషయాలను అధికారులు నివేదిక రూపంలో కలెక్టర్ ద్వారా రాష్ట్ర స్థాయికి పంపిస్తున్నారు. ఆ తర్వాత లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నారు.

## పొరపాటున ఏ తుగ్లక్ వచ్చినా అమరావతిని మార్చలేరు

-మొదటిపేజీ తరువాయి

సమాన దృష్టితో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మళ్లీ జగన్ మాయలో పడవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధాని భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధాని నిర్మించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక, అనంతపురం 5వ స్థానంలోకి వచ్చిందని గుర్తు చేశారు. హార్టికల్చర్ ద్వారా సీఎం చంద్రబాబు రాయలసీమను అభివృద్ధి చేశారని, ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలను తీసుకొచ్చారని మంత్రి లోకేశ్ అన్నారు. ఎన్నికలకు ముందు రాజధానిగా అమరావతి ఉంటుందని జగన్ ప్రకటించారు. అయితే ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన తర్వాత, రాజధానిపై ప్లేటు ఫిరాయించారన్నారు. మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని మంత్రి లోకేశ్ జగన్?పై మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపినందుకు మమ్మల్ని దూషించారని, ఉత్తరాంధ్రకు జగన్ ఏమైనా చేశారా? అని లోకేశ్ ప్రశ్నించారు. జగన్ ఉండేందుకు ఒక ప్యాలెస్ కట్టుకున్నారని, అమరావతి రైతులకు అబద్ధం చెప్పినందుకు జగన్ క్షమాపణ చెప్పాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

"అమరావతి కోసం రైతులు పోరాడారు. ఎప్పుడూ గడప దాటని మహిళలు కూడా పోరాడారు. రాజధానిలో తిరగాలంటే జగన్ పరదాలు కట్టుకుని తిరిగేవారు. తప్పు చేశానని జగన్?కు తెలుసు కాబట్టే, పరదాల చాటున తిరిగారు. ఆందోళన చేస్తున్న మహిళలను జుట్టుపట్టుకొని లాగారు. ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. రైతుల పోరాటాలను కవరేజ్ చేస్తున్న ఈటీవీ విలేఖరి పై రేప్ కేసు పెట్టారు. అమరావతి రైతులకు అండగా నిలబడిన మమ్మల్ని దూషించారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబు పై దాడి చేసేందుకు కూడా యత్నించారు"

ఇప్పటికీ పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు: భూమిపై ఎవరూ శాశ్వతం కాదు. వ్యవస్థలే శాశ్వతం. చంద్రబాబు తర్వాత వచ్చిన సీఎంలందరూ హైదరాబాద్?ను అభివృద్ధి చేశారు. 2019లో వచ్చిన జగన్ మాత్రం రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా సంస్థలు భయపడుతున్నాయి. మళ్లీ జగన్ వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామిక వేత్తలు అడుగుతున్నారు. ఏపీకి ప్రస్తుతం 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయి.

## మూలపేట పోర్టుకు తరలి రండి.



**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి మార్చి 28 :** గత వైఎస్సార్సీపి ప్రభుత్వంలో జిల్లా రూపు రేఖలు మార్చేందుకు ఏర్పాటు చేయబడిన మూలపేట పోర్టు యొక్క పనులను పరిశీలించేందుకు జిల్లా పార్టీ కార్యాలయం పిలుపుమేరకు, మాజీ పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన మండలం నుండి పెద్ద ఎత్తున వైయస్సార్సీపి శ్రేణులు పాల్గొనాలని మండల అధ్యక్షుడు పోలాకి జయముని రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో జయముని రావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఏర్పాటై దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ, ఇప్పటికీ పనులు నత్త నడకన సాగుతున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని, మూలపేట పోర్టు యొక్క మూలాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లి, కూటమి ప్రభుత్వం యొక్క తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టి ప్రభుత్వాన్ని నిలదీసేలా ప్రజలకు చైతన్యం కలిగించాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప కన్వీనర్ సమల్, మండల నాయకులు, సర్పంచులు, వీూజ లు, మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, అలాగే రైతు విభాగం ప్రెసిడెంటు, మండల యూత్ అధ్యక్షుడు, రాజ వింగ్ ప్రెసిడెంట్, రాు వింగ్ ప్రెసిడెంట్ , కార్యకర్తలు పాల్గొన్నారు..

## కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ లో కూల్ ఫ్రిజ్ ద్వారా మంచి నీరు పంపిణీ



### మరియు మజ్జిగ పంపిణీ ప్రారంభం

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి = 28 :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండులో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారి సూచనల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి సహాయ సహకారాలతో ఆర్టీసీ అధికారుల అభ్యర్థనల మేరకు సూపర్డెంట్ వెంకటన్న ఈ రోజు ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద కూడా ఇవాళ నూతనంగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక టిడిపి నాయకులు ఘనంగా ప్రారంభించారు. వేసవికాలంలో ప్రయాణికులు మరియు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు లోకేపల్లి మధు ప్రసాద్ రెడ్డి తెలిపారు. శ్రీరామనవమి పండగ సందర్భంగా ప్రయాణికులకు మరియు గ్రామ ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు శుక్లవారం నుండి వేసవి కాలం పూర్తి ఐఏంత వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది అని స్థానిక టిడిపి నాయకులు తెలిపారు ఈ కార్యకరమానికి లోకేపల్లి మధు ప్రసాద్ రెడ్డి, గూలి రామచంద్రారెడ్డి, రవికుమార్, ఉలవల ప్రసాద్, చంద్ర, నాగేశ్వరరావు, నరసింహుడు, దస్తగిరి ఇంకా తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోవెలకుంట్ల , గుళ్ళదుర్తి బీసీ హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలి.



### సిపిఎం డిమాండ్

**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి = 28 :** కోవెలకుంట్ల మండల పరిధిలోని కోవెలకుంట్ల మరియు గుల్లదుర్తి బీసీ సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల పట్ల వార్డెన్స్ చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి పైన కలెక్టర్ గారు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎం సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ హాస్టళ్లకు మెనూ ప్రకారం భోజనాలు ఏర్పాటు చేయాలని అలాగే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన వీటిని కింది స్థాయిలో అమలు చేసే విషయంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. విద్యార్థుల సంఖ్య రికార్డులో ఒకరకంగా ఉంటే హాస్టల్లో ఉండే విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందని అలాగే విద్యార్థులకు కేటాయించిన మంచాలు గాని ఇతర సౌకర్యాలు అనగా హాస్టల్లో శుభ్రత మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల పరిశుభ్రత వీటిని గాలికి వదిలేసారు అన్నారు. వార్డెన్ల పర్యవేక్షణ అస్సలు లేదని అందులో పని చేసే వంట మనసులే వార్డెన్లు గా మారాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాబట్టి తక్షణమే కలెక్టర్ గారు జోక్యం చేసుకొని ఆయా వార్డెన్ ల పై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల క్షేమం చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రఘు, నరేష్ ,శివ పాల్గొన్నారు.

# తెలుగుజాతి 'ఆత్మగౌరవ' ప్రతీకకు 44 వసంతాలు

### ఎటపాకలో అంబరాన్నంటుతున్న తెదేపా ఆవిర్భావ వేడుకలు

### తెలుగుదేశం పార్టీ నేటితో 44వ వసంతంలోకి

### ఎన్టీఆర్ ఆశయ సాధనే ధ్యేయం..

### చంద్రబాబు నాయుడు అభివృద్ధి మంత్రం

### లోకేష్ బాబు నవశకం మాకు స్ఫూర్తిదాయకం

### సొంత ఖర్చుతో దిమ్మను తీర్చిదిద్దిన గ్రామ కమిటీ అధ్యక్షుడు.. అమరవరపు రాము



**ఎటపాక, మార్చి 28 (ప్రజాజ్యోతి):** తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటితో 44వ వసంతంలోకి అడుగుపెడుతోంది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఎటపాక మండలం వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సర్వం సిద్ధం చేశాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి భాస్కర్ పిలుపుతో నియోజక వర్గమంతటా పసుపు జెండాలు రెపరెపలాడనున్నాయి. పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి వార్డులోనూ పార్టీ దిమ్మెలను సుందరంగా తీర్చిదిద్ది, జెండాలను ఎగురవేయాలని ఎమ్మెల్యే శిరీష దేవి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పాత దిమ్మెలకు రంగులు అద్ది పార్టీ వైభవం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని ఆమె కోరారు. క్రమశిక్షణ గల కార్యకర్తలే పార్టీకి బలమని, ఎన్టీఆర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**సొంత ఖర్చుతో నూతన దిమ్మ ఏర్పాటు:** ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో పార్టీపై ఉన్న అచంచలమైన విశ్వాసాన్ని ఒక కార్యకర్త చాటిచెప్పారు. గౌరీదేవిపేట టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము తన సొంత ఖర్చులతో నూతనంగా పార్టీ దిమ్మను ఏర్పాటు చేసి రంగులతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పార్టీపై ఉన్న అభిమానమే నన్ను నడిపిస్తోంది. ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు నాయుడు అభివృద్ధి మంత్రం, లోకేష్ బాబు నవశకం మాకు స్ఫూర్తిదాయకం. పార్టీ బలోపేతమే ధ్యేయంగా అగ్రనేతల అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం పార్టీ అభివృద్ధికి సైనికుడిలా పనిచేస్తాను" అని తెలిపారు. బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ నూతన దిమ్మ వద్ద ఆదివారం ఉదయం భారీ ఎత్తున వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాము కోరారు.

# చుక్కలు చూపిస్తున్న గ్యాస్ కొరత..

### బారులు తీరుతున్న వినియోగదారులు!

### వారాల తరబడి నిరీక్షణ తప్పడం లేదు..

### ఏజెన్సీల వద్దే పడిగాపులు..



**ఎటపాక, మార్చి 28 (ప్రజాజ్యోతి):** నిత్యం పెరుగుతున్న ధరలతో అల్లాడుతున్న సామాన్యుడిపై వంటగ్యాస్ కొరత అశనిపాతంలా పడింది. ఇటీవల కాలంలో గ్యాస్ సరఫరాలో ఏర్పడిన తీవ్ర అంతరాయం కారణంగా మండల వ్యాప్తంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ సిలిండర్లు దొరకకపోవడంతో గృహిణులు వంట చేయడం కూడా కష్టసాధ్యమైపోయింది. కొందరు కుటుంబాలు మళ్లీ కట్టెల పొయ్యిలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.

**బుకింగ్ చేసినా.. అందని సిలిండర్లు:** అవసరానికి అను గుణంగా గ్యాస్ సిలిండర్ బుక్ చేసినప్పటికీ వారాల తం`బడి ఎదురుచూడాల్సి వస్తోందని వినియోగదారులు వాపో తున్నారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసిన 10--15 రోజులైనా డెలివరీ జరగకపోవడంతో కుటుంబాల రోజువారీ పనులు దెబ్బతింటున్నాయి. గ్యాస్ ఎప్పుడొస్తుందో తెలియక గృహి ణులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. "బుకింగ్ చేసినా ఎలాంటి సమాచారం లేదు. ఏజెన్సీకి వెళ్తే స్టాక్ లేదం టున్నారు" అని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తోటపల్లిలో ఉద్రిక్తత.. గంటల తరబడి పడిగాపులు:** పోలవరం జిల్లా ఎటపాక మండలం పరిధిలోని తోటపల్లి హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ వద్ద శనివారం ఉదయం నుంచే వినియోగదారులు భారీగా తరలివచ్చారు. సిలిండర్ల లోడ్ వచ్చిందన్న సమాచారం అందడంతో తెల్లవారుజాము నుంచే ఖాళీ సిలిండర్లతో రోడ్డుపై బారులు తీరారు. లోడ్ వచ్చినప్పటికీ అందరికీ సరిపడా సిలిండర్లు లేకపోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఎండలో గంటల తరబడి నిలబడినా సిలిండర్ దొరుకుతుందో లేదో అన్న అనిశ్చితిలో వినియోగదారులు ఆందోళన చెందారు. "అధికారులు స్పందించాలి" "గ్యాస్ బుక్ చేసి పది రోజులు అవుతోంది. ఏజెన్సీకి వస్తే స్టాక్ లేదంటున్నారు. లోడ్ వచ్చినా మా వరకు వస్తుందన్న నమ్మకం లేదు. గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలి" అని వినియోగదారులు అధికారులను కోరుతున్నారు. కృత్రిమ కొరత ఆరోపణలు వరుసగా వస్తున్న పండుగలు, శుభకార్యాల సీజన్ కారణంగా గ్యాస్ డిమాండ్ పెరిగినట్లు తెలుస్తోంది. ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి గ్యాస్ సరఫరాను వేగవంతం చేసి వినియోగదారుల కష్టాలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## నియోజకవర్గ పునర్విభజన లో బనగానపల్లె ఎం.పీ నియోజకవర్గంగా చేయండి.



**బనగానపల్లె (కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి మార్చి =28 :** పత్రికా విలేకరుల సమావేశంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ భారత ప్రభుత్వము దేశవ్యాప్తంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా కొత్త పార్లమెంటరీ నియోజకవర్గాలను మరియు అసెంబ్లీ నియోజకవర్గాలను ఏర్పాటు చేయటానికి మరియు పునర్విభవించడానికి సుముఖంగా ఉన్న నేపథ్యంలో 2009 సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన 1952 సం" నుండి నియోజకవర్గ కేంద్రంగా ఉన్నటువంటి కోవెలకుంట్ల ను కోల్పోవాల్సి వచ్చిందని మరియు తిరిగి రెండు దశాబ్దాల తర్వాత కోవెలకుంట్లలో నియోజకవర్గంగా తీర్చిదిద్దే అవకాశం తెలుగుదేశం పార్టీ హయాంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారికి దక్కడం ముఖ్యంగా మన నాయకుడు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారు రాష్ట్ర మంత్రిగా ను ఇదివరకు జరిగిన రెవిన్యూ డివిజన్లు మరియు జిల్లా కేంద్రాల పునర్విభజన కమిటీలో రాయలసీమ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ ఉండటం మనమందరం సంతోషించదగ్గ పరిణామం ఈ సందర్భంగా గౌరవనీయులు ఆంధ్ర రాష్ట్ర మంత్రివర్యులు అయినటువంటి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారికి పత్రికా ముఖంగా మరియు యావత్ కోవెలకుంట్ల ప్రజానీకం తరపున విన్నవించుకుంటున్నది ఏమనగా ఆనాడు ప్రజాప్రతినిధులు ప్రజావ్యతిరేక నిర్ణయాలుచేసి శాశ్వతంగా ప్రజా ఆగ్రహానికి లోనై ఉన్నారు అని మరియు కోవెలకుంట్ల మండల ప్రజానీకం గత రెండు దశాబ్దాలుగా కోవెలకుంట్లను తిరిగి నియోజకవర్గంగా చూడాలని కలలు కంటున్నారని అటువంటి ఆకాంక్షను నెరవేర్చి చరిత్రలో శాశ్వతమా నిలబడి పోయే సదా అవకాశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి అని ఇటువంటి గొప్ప అవకాశాన్ని వినియోగించుకుంటూ కోవెలకుంట్ల మండల ప్రజల రెండు దశాబ్దాల కలను నెరవేర్చడం తోపాటు కొత్తగా ఏర్పాటు అయిన బనగానపల్లె రెవిన్యూ డివిజన్ కేంద్రంగా డోను, బనగానపల్లె,కోవెలకుంట్ల,ఆళ్ళగడ్డ నియోజకవర్గాలను కలుపుకొని బనగానపల్లె పార్లమెంటరీ నియోజకవర్గంగా రూపుదిద్దుకోవాలని అందుకు తగినటువంటి ప్రణాళికతో ముందుకు వెళ్లి సఫలీకృతులు కావాలని బనగానపల్లె మరియు కోవెలకుంట్ల నియోజకవర్గం ప్రజానికం తరపున విన్నవించుకుంటూ ఉన్నాను

## 31 తేదీన వేలంపాట ,

**చెన్నూరు, ప్రజా జ్యోతి న్యూస్, మార్చ్ 28.** చెన్నూరు గ్రామపంచాయతీ సంబంధించి 2026,,, 2027 సంవత్సరం గాను గ్రామపంచాయతీ సంబంధించి బస్టాండు, కూరగాయలు మార్కెట్, జంతు పదశాల, సంబంధించిన గ్రామపంచాయతీ అధికారుల సమక్షంలో 31వ తేదీన మంగళవారం ఉదయం 11 గంటలకు వేలంపాట ఉన్నట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వేలంపాటలో పాల్గొన్న వారు గ్రామ పంచాయతీకి సంబంధించిన ఇంటి పన్ను, కుళాయి పన్ను చెల్లించి ఉండాలని అన్నారు. అలాగే వేలంపాటకు సంబంధించి డిపాజిట్ చేసిన వారు వేలంపాట పాల్గొనవచ్చు అన్నారు

## బండ లాగుడు పోటీలతో రైతుల్లో నూతనోత్సాహం

### బండలాగుడు పోటీలు ప్రారంభించిన బిసి రాజారెడ్డి



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి = 28 :** బండ లాగుడు పోటీలతో రైతుల్లో నూతనోత్సాహం నెలకొంటుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. మండలంలోని పసుపల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి ఉత్సవాలకు బిసి రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పసుపల చేరుకున్న బిసి రాజారెడ్డికి టీడీపీ నాయకులు భూషన్న, బాలనాయుడు, షేక్షావలి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను బిసి రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో రైతు సంబరాలను ఏర్పాటు చేయడం వల్ల రైతుల్లో నూతనోత్సాహం, ఐకమత్యం పెంపొందుతాయన్నారు. బండలాగుడు పోటీలు వృషభరాజముల పౌరుషానికి ప్రతీక అన్నారు. మన రాయలసీమ ప్రాంతంలో రైతు సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసే బండలాగుడు పోటీలను తిలకించేందుకు రైతులు, గ్రామీణ ప్రజలు ఎంతో ఆసక్తి కనబరుస్తారన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. బండలాగుడు పోటీలో మొత్తం 17 ఎడ్ల జతలు పాల్గొన్నాన్నాయి. ఆయా ఎడ్ల జతల మధ్య హోరాహోరీగా బండలగుడు పోటీలు సాగుతున్నాయి. విజేతలుగా నిలిచిన వృషభ రాజముల యజమానులకు మొదటి బహుమతి కింద రూ.50,000 , రెండో బహుమతి రూ.40,000, మూడో బహుమతి రూ.30,000, నాలుగో బహుమతి రూ.20000, ఐదవ బహుమతి రూ.10000 చొప్పున అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాగువాడలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.





**తేది. 28/03/2026.ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం :** కాగువాడ గ్రామంలో శ్రీరామనవమి పండుగను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచే ఆలయంలో మంగళ వాయిద్యాల నడుమ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పండితులచే వేదమంత్రాల మధ్య శ్రీరామ-సీతల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకను తిలకించేందుకు పరిసర



గ్రామాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. శనివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వేలాదిమంది భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. సాయంత్రం తిరువీధి,అచ్చుతానందో సేవ భజన కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తాయి. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ నల్లి రాజారావు ,ఎంపీటీసీ,గ్రామ పెద్దలు, యువత కలిసి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. భక్తులు "జై శ్రీరామ్" నినాదాలతో గ్రామాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కంటే ఈసారి ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహించామని తెలిపారు.

జై శ్రీ రామ్ జై శ్రీ రామ్ జై శ్రీ రామ్.

# గోకవరం మండలం కొత్తపల్లి పి.హెచ్.సి లో 'ఓరల్ హెల్త్' అవగాహన కార్యక్రమం.

### "హ్యాపీ మౌత్ -- హ్యాపీ లైఫ్" నినాదంతో ర్యాలీ.




**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 28::** గోకవరం మండలం కొత్తపల్లి నందు జి. కొత్తపల్లి పి. హెచ్. సి లో గోకవరం సి. హెచ్. సి డెంటల్ వైద్యులు డా.కె. మధు ఆధ్వర్యంలో" ఓరల్ హెల్త్ " "కార్యక్రమం లో భాగంగా వైద్య సిబ్బంది కి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. మధు మరియు కొత్తపల్లి పి. హెచ్. సి వైద్యురాలు డా. నిఖిత సిబ్బంది కి మార్చి 20 నుండి ఏప్రిల్ 20వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయి కనుక స్కూల్స్ నందు మరియు వైద్య శిభిరాలలో అందరికీ దంతముల గురించి ఆరోగ్య అవగాహన మరియు నోటి శుభ్రత గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. డా. మధు దంతములను ఏవిధము శుభ్రపరచు కోవాలనే అంశం మీద టెక్నిక్స్ తెలిపారు. వివిధ దంత వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఈ కార్యక్రమాలును ప్రజలలోకి తీసుకెళ్ళాలని "ఏ హ్యాపీ మౌత్ ఈస్ ఏ హ్యాపీ లైఫ్ "అనేనినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ నెల 20వ తేదీ వరకు జరుగు తాయని మండలం లో గల స్కూల్స్ లో వివిధ అవేర్ నెస్ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్. వి. రాజేశ్వరి, ఏం. ఎన్. ఎమ్ లు, ఎమ్. ఎల్. హెచ్. పి. లు, మరియు ఎం.పీ. హెచ్. ఏ లు శ్రీనివాస్, పవన్, ఆచారి, ఆశాలు పాల్గొన్నారు.

# హస్టలను తనిఖీ చేసిన తాహాశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి







**బనగానపల్లె( కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి మార్చి =28 :** బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండలంలోని గుల్లదుర్తి, కోవెలకుంట్ల గ్రామాలలో హాస్టలనుతహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి అగస్మాతుగా తనిఖీ చేశారు హాస్టల్ రికార్డుల పరిశీలించారు బోజనం నాన్యత ఎలాఉంధని పిల్లలను అడిగి తెలుసుకున్నారు వార్డన్ తో హస్టళ్లను సక్రమంగా నడపాలన్నారు పిల్లలకు నాణ్యమైన బోజనం పెట్టాలనారూ పిల్లల మెనువిశయంలో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లెదంన్నారు ఈ కారిక్రమంలో తాశీల్దార్ వెంట విఆర్ఓ లు పాల్గోన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ




**మార్చి 28 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** : కర్నూలు జిల్లా,వెల్దుర్తి మండలం, బుక్కాపురం గ్రామంలో ఈ రోజు జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మహాజన సోషలిస్టు పార్టీ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొన్నారు. వీరితోపాటు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహదేవ్ మాదిగ వేదికపై ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనడం జరిగింది.

# తడి చెత్త పొడి చెత్త పై అవగాహన ర్యాలీ - ఎంపీడీవో పుల్లయ్య



**నందవరం మార్చి 28 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ముగతి గ్రామంలోస్వచ్ఛ్ ఆంధ్ర-స్వచ్ఛభారత్ తడిచెత్త పొడిచెత్త పై అవగాహన ర్యాలీ ముగతి గ్రామపంచాయతీ సెక్రటరీ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎంపిడిఓ పుల్లయ్య, మండల విద్యాధికారి రఘునాథ్, మండల డిఆర్డిఏ వెలుగు ఏపీఎం రాఘవేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో సందీప్,ఏపీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ తిమ్మప్ప, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మురళి,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, ముగతి ఈరన్న గౌడ్, భార్గవ్ యాదవ్, గుగిరి నరసింహులు కొండారెడ్డి,శ్రీనివాసులు, రామకృష్ణ, సచివాలయం అధికారులు,అంగన్వాడి వర్కర్స్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఆర్టిఐ కమిషనర్ గాజుల ఆదెన్న ను ఘనంగా సన్మానించిన గుంతకల్లు న్యాయవాదు లు




**గుంతకల్లు మార్చి 28 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ గాజుల ఆదెన్న శనివారం గుంతకల్లు కు రావడంతో గుంతకల్లు బార్ అసోసియేషన్ వారు గుంతకల్లు బార్ అసోసియే షన్ కార్యాలయానికి ఆహ్వా నించి గాజుల అదెన్నను మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి ఎస్. కృష్ణారెడ్డి, మరియు న్యాయవాదులు భాస్కర్ గౌడ్, పిజిఎస్ బాబు, లక్ష్మీపతి, ఘనంగా సన్మానిం చారు. వారు మాట్లాడుతూ గాజులు ఆదెన్న న్యాయవాది వృత్తిలో ఉంటూ ఆర్టిఐ కమిషనర్ గా ఎదగడం ఎంతో గొప్ప విషయమని ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు వెంకట నాయుడు, ఆర్ బడే సాబ్, ఈదురు వలి,నాగార్జున జిపి తిమ్మారెడ్డి, తిమ్మప్పతదితరు న్యాయవాదులు పాల్గొన్నారు.

# వీర్లంకపల్లి శ్రీ రామాలయానికి టిటిడి నిధులు

### శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.9,95,601లు చెక్కును అందించిన ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 28::** గోకవరం మండలం వీర్లంక పల్లి గ్రామంలో ఉన్నటువంటి పురాతన శ్రీ రామాలయం అభివృద్ధికి ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ రూ 9,95,601 లు చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీ కి అందజేశారు. హిందూ ధర్మ పరిరక్షణకు శక్తి వంచన లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. హిందూ ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషిని అందిస్తానని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా వీర్లంక పల్లి శ్రీ రామాలయానికి నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. హిందూ కార్యక్రమాల కొనసాగింపు భాగంగానే నియోజవర్గంలో అనేక దేవాలయాలకు మహర్దశ చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో వీర్లంకపల్లి వెలుగు స్కూల్ చైర్మన్ సుంకరరాజు, భావన పోసేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రామాలయం అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే నెహ్రూకు వీర్లంక పల్లి ప్రజల తరపున ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

# షేక్ ఇబ్రహీం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కంబాల



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 28:** తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం గ్రామం డ్రైవర్స్ కాలనీలో, షేక్ ఇబ్రహీం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3ను, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించారు. తొలిత ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షేక్ ఇబ్రహీం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మౌనం పాటించారు. మైదానంలో క్రీడాకారులు పరిచయం చేసుకొని, క్రికెట్ ఆడి, టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ, జనసేన నాయకులు, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# నేడు జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం

### మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 28:** అనంతపురం 29 న ఉదయం9 నుంచి మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ నందు జర్నలిస్టుల కు ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభమవుతుంది మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నేడుఆదివారం సత్య సాయి అనంతపురం జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 29 వ తారీకున ఆదివారం అనంతపురం నగరంలోని మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ నందు ఉదయం 9 గంటలకు




ప్రారంభమవుతుంది డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో కంటి శిబిరం జరుగుతుంది రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారుఅనంతపురం ప్రెస్ క్లబ్ లో జరగాల్సిన ఉచిత కంటి వైద్య శిబిరం మదన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మార్చడమైనది జర్నలిస్టులందరూ గమనించగలరు వర్కింగ్ జర్నలిస్టులందరూ నేరుగా విద్యుత్ నగర్ 80 అడుగుల రోడ్డులో గల మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ లో ఉదయం 9 గంటల నుంచికార్యక్రమం జరుగుతుంది ఉచిత కంటి శిబిరం జరుగుతుంది. నేరుగా హాస్పిటల్ కి వచ్చి చెక్ చేసుకోగలరు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావలెనువర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు జిల్లాలోనివర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని మచ్చా రామలింగా రెడ్డి తెలిపారుఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ

## యోగివేమన యూనివర్సిటీ లో పిహెచ్డిలో డాక్టరేట్ అందుకున్న డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ కు ఘన సన్మానం



**గుంతకల్లు మార్చి 28 (ప్రజా జ్యోతి):** యోగివేమన యూనివర్సిటీ నుండి (మ్యాథమెటిక్స్ )కాన్వకేషన్ పిహెచ్డి అందుకున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు మరియు రిజర్వేషన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ ని శనివారం సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకురాలు టి భారతి ఆధ్వర్యంలో గుత్తి మండల విద్యాశాఖ కార్యాల యంలో అధికారి ఎంపిడిఓ ప్రభాకర్ నాయక్, గుత్తి మండల విద్యాశాఖ అధికారి మనోహర్ డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ కు శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. భారతి మాట్లాడుతూ డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ గుత్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇసురాళ్లపల్లి గ్రామము లో గణిత శాస్త్ర ఉపాధ్యాయు లుగా పని చేయుచున్నారని, ఆయన యోగివేమన్నా యూనివర్సిటీలో డాక్టరేట్ పొందడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు రామాంజనేయు లు, యూటీఎఫ్ జోనల్ అధ్యక్షులు అహోబిలేసు, మధు, చక్రవర్తి, అడ్వకేట్ సాలప్ప, బీఎస్పీ నాయకులు విజయ్, ఏపీటీఎఫ్ నాయకులు రవి, అంబేద్కర్ అవార్డు గ్రహీత బెంజ్మన్, ఆర్ ప్రవీణ్ కుమార్, బి. రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ






**గుంతకల్లు మార్చి 28 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో శనివా రం రాష్ట్ర ప్రభుత్వ మరియు కళాశాల విద్యా డైరెక్టర్ డా. నారాయణ భరత్ గుప్తా ఆదేశాలతో కళాశాల ప్రిన్సిప ల్ డా. ఎ. లక్ష్మయ్య అధ్యక్ష తన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లా డుతూ విద్యార్థులు పరిసరా లను గమనిస్తూ, శుభ్రపరు స్తూ, ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని సూచిం చారు. కళాశాల స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కోఆర్డినేటర్ ఎన్ ఎ అల్తాఫ్, ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థులు అధ్యాపకులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ రవిశంకర్ శర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ నారాయ ణ, తెలుగు అధ్యాప కులు డా. సి బాలకృష్ణ, మీడియా కోఆర్డినేటర్ కె రాజశేఖర్, ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపేకతల బృందం పాల్గొనడం జరిగింది.

## గొర్రెలకు ఉచిత మందులు పంపిణీ చేసిన- మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, కాసిం వలి



**నందవరం మార్చ్ 28(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని పెద్దకొత్తలి గ్రామంలో పశువులకు ఉచిత మందులు పంపిణీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కూరవ మల్లయ్య,మండల కన్వీనర్ కాశీం వలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ బాబు, అచ్చం నాయుడు మరియు ఎమ్మిగనూర్ ఎమ్మెల్యే బీవీ జయనగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పశువులకు సంబంధించిన మందులను ఉచితముగా పంపిణీ చేయడం జరిగినదిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ వీరేష్, సూరి, సోమన్న సుందర్రాజు ఏడి ఆచారి,డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లను గుంతలు పెట్టే ఫైబర్ నెట్వర్క్ వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం వినతి



**గుంతకల్లు మార్చి 28 (ప్రజా జ్యోతి):**పట్టణంలో ఎయిర్టెల్ ఇతర ఫైబర్ నెట్వర్క్ పేరుతో రోడ్లన్ని గుంతలు తవ్వరాదని, రోడ్లను గుంతలు పెట్టే ఫైబర్ నెట్వర్క్ వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణంలోని ట్రావలెస్ బంగ్లా వద్ద మరియు ప్రధాన రహదా రుల పక్కన ఎయిర్టెల్ ఇతర ఫైబర్ నెట్వర్క్ కంపెనివారు రోడ్లన్ని ఇష్టానుసారంగా తవ్వి గుంతల మయంచేస్తున్నారు వారి పనిపూర్తియిన కుడా సంవత్సరాల తరబడి అ గుంతలు పూడ్చటం లేదు ఈ గుంతల వలన ప్రజలు రాకపో కలకు చాలా ఇబ్బందికరంగా ఉంది ట్రాపిక్ సమస్యలు వస్తు న్నాయి అలుగే అక్కడక్కడ మంచినీటి ప్పైపు లైన్లు పాడై పోతు రోడ్లపైకి నీరు వచ్చి చాల మంది ప్రమాదాలకు గురి అవుతు న్నారు. కావునా మున్సిపల్ అధికారులు ప్రజా ధనంతో వేసిన రోడ్లను ఈ రకంగా రోడ్ల ను గుంతలు పెట్టే వారిపై చర్య లు తీసుకోవాలని ప్రజలను ఇ బ్బంది పెట్టి రోడ్ల ను నాశన ం చేసే ఏ కంపెనీల కు మున్సి పల్ అధికారులు అనుమతులు ఇవ్వారాదని డిమాండ్ చేశారు .లేని పక్షంలో ఎక్కడైతే ఎయి ర్టెల్, జియో ఇతర ఫైబర్ నెట్వ ర్క్ పనులు జరుగుతున్నాయో అక్కడ సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో పనులు అడ్డుకుంటామన్నా రు.సిపిఎం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, కార ్యదర్శి వర్గ సభ్యులు జగ్గిలి రమేష్, సాకే నాగరాజు, కసాపురం రమేష్, సురే ంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యులు శాస, రాము నాయక్, వెం కీ, రాము, విశ్వనాథ్, భాష, తిమ్మప్ప, నాగప్ప, పాల్గొన్నారు

# అనంతపురం జిల్లాకు చెందిన రైతుల ఎక్స్పోజర్ విజిట్

### -- కేవీకే బనవాసి- డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు మార్చి 28(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని బనవసి కృషి విజ్ఞాన కేంద్రం (ఖఎఖ), అనంతపురం జిల్లాకు చెందిన రైతుల కోసం కృషి విజ్ఞానలో ఎక్స్పోజర్ విజిట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం మరియు ఉత్తమ పద్ధతులపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా కేవీకే బణవాసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి కేవీకే యొక్క విధులు, లక్ష్యాలు మరియు రైతులకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. వ్యవసాయ సాంకేతికతల ఆవిష్కరణ, పరిశీలన మరియు విస్తరణలో కేవీకే పాత్రను ఆయన స్పష్టం చేశారు.
కేవీకే శాస్త్రవేత్తలు డా. టి. చందన, డా. వై. మౌనిక, డా. ఎం.వి. నిరంజన్ రెడ్డి వివిధ పంటలలో అనుసరించాల్సిన మెరుగైన సాంకేతికతలపై సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా పత్తిలో హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (హెచ్డీప్స్ ) మరియు ఎరండ (కస్టర్ ) పంటలో మెరుగైన సాగు విధానాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అలాగే, మట్టి పరీక్షల ప్రాముఖ్యత, లోతుగా దున్నడం (డీప్ ప్లఫింగ్ ) వల్ల కలిగే లాభాలు, వేసవి కాలంలో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. నీటి నిర్వహణ, పురుగులు మరియు వ్యాధుల నియంత్రణ, పంట సంరక్షణ పద్ధతులపై రైతులకు మార్గద ్రశకత్వం అందించారు. ఇకపోతే, వేసవి కాలంలో పశుసంవర్ధక నిర్వహణపై కూడా సూచనలు ఇచ్చారు. పశువులకు తగిన నీ రు, నీడ, మరియు ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ఉష్ణ ఒత్తిడిని తగ్గించవచ్చని వివరిం చారు. రైతులు, శాస్త్రవేత్తలతో చురుకుగా చర్చలు జరిపి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

# గాన గంధర్వవారసుడు!....

### “మన”మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు!....
### నీమధురమైనగొంతుకోసం ఎదురుచూస్తూ!....
వివేకానంద ప్రెస్ క్లబ్!....



**వి.ఆర్.పురం,మార్చి28(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ప్రముఖ సంగీత దర్శకుడు,గాన గంధర్యుడు అలనాటి ఘంటసాల,గళానికి ప్రతీ రూపం,మన మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, ఘంటసాల,గళానికి ఒలికిన అమృత ధారలు,నేడు నీగొంతులో పల్లవించి పరవశింప చేస్తున్నాయి.సప్తస్వరాల సోయగమై,సంగీత ప్రియుల హృదయమై,మధురగాయకుడిగా వెలుగుతున్న ఓస్వరాక్షరంమన ముత్యాల రామారావు.నీవు పాడుతుంటే ఆఘంటసాల మాస్టారే మళ్లీవచ్చారా అనిపిస్తుంది.నీస్వరం ఓఅద్భుతం.

**నీ గానంలోపాతతరం,పాటల జ్ఞాపకంకొత్తగా చిగురిస్తుంది**

శృతికలిస్తే సరస్వతి తాండవం,పల్లవిపాడితే మధుర భావం,ప్రతిఅక్షరం నీగొంతులో ఒక ముత్యపు జల్లులా మారుతుంది. కేవలంగాయకుడుగానే కాదు.భక్తి తత్పరుడవై నీవుపాడే భజన గీతాలు,మధురాది మధురమైన పాటలు,శ్రోతల అంతరంగంలో భక్తి పారవస్యాన్ని నింపుతాయి ఆధ్యాత్మిక భావాల అలలపై ఓలలాడిస్తాయని ఎన్నో ప్రశంశలు పొందావు,నీగళం ఒకదేవాలయం – నీగానంఒకఅర్చనాలయం,ఘంటసాల గానగాంధర్వస్వరమే నీగొంతులో పల్లవిస్తుందని మండల వాసులు ఎన్నోసందర్భాల్లో గుర్తు చేసుకున్నారు .నీప్రతిపాట ఒకఅమృతధారయి శ్రోతల హృదయాశీతరాలలో ప్రతిధ్వనించగా,నీవు వందేళ్లవర్ధిల్లు,అన్నా!

**సరళస్వరం,నిచ్చలభావంమీగానంలోఅద్భుతమాయాజాలం** నిండునూరేళ్లు ఇలాగే ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,మరెన్నోమధుర గీతాలు,భక్తిపాటలతో మమ్ములను మురిపించాలని ఆదేవదేవుని వేడుకుంటున్నాం.నీకువచ్చిన కష్టాన్ని మేముతీర్చలేం,నీబాధను మోయలేం,ఆభగవంతుడునీకు మీకుటుంబానికి ధైర్యాన్ని,మంచి శక్తిని ఇవ్వాలని,శ్రీరామగిరి నవమి కళ్యాణమహోత్సవంలో నీవులేని లోటు చూశాము.నీగొంతుమళ్లీ ఈప్రజలకువినిపించాలి,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో,మాజీ జడ్పీ.టి.సి, ముత్యాల రామారావు,తెలియని వారుండరు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముత్యాల రామారావుకు అద్భుతమైన గుండెల్లో పెట్టుకునే అభిమానులు ఉన్నారు.నవంబర్14 అయినా ఆగష్టు15 అయినా అక్టోబర్2అయినా,నీగొంతులో వచ్చే ఆవందేమాతరం,గీతం ఓ అద్భుతం!నీకోసం ఒక్కక్షణం

ఈఅక్షర సుమాలుసమర్పిస్తూ
నీకుఅండగా వివేకానంద ప్రెస్ క్లబ్...

## పలు శుభ కార్యక్రమాలకు హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి = 28:** జిల్లాలో పలు వివాహ,శుభ కార్యక్రమాలకు హాజరు అయిన బనగానపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గారు, ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్, ఎర్రబోతుల పాపిరెడ్డి గారు.ఈ కార్యక్రమంలో వైసిపీ నాయకులు అబిమానులు తదితరులు పాల్గొన్నారు

## సత్యమ్మ దేవాలయానికి25,116 విరాళం అందించిన నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మానేంపల్లి రామాంజనేయులు



**లేపాక్షి: ప్రజా జ్యోతి న్యూస్:మార్చి 28:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:
మహిమగల సత్యమ్మ దేవాలయానికి వైసిపి నాయకులు రామాంజనేయులు రూ 25.116 రూపాయలు విరాళం ఇచ్చి తన భక్తిని చాటుకున్నాడు హిందూపురం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులుగా రామాంజనేయులు కొనసాగుతున్నారు ఈ నేపథ్యంలోని లేపాక్షి మండల మానంపల్లిలో దేవాలయ అభివృద్ధి కొరకు అక్కడ స్థానికులు అభివృద్ధి కోసం సమస్యలు ఆయన దృష్టికి తీసుకుపోగా వెంటనే రూ .25.116 రూపాయలు అక్కడ స్థానిక నాయకులకు విరాళం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి కొరకు ప్రతి హిందువు కూడా ముందుకు రావాలన్నారు ప్రతి ఒక్కరు దేవుని మీద భక్తి విశ్వాసాలతో ముందుకు వెళ్లాలన్న విషయాన్ని ఆయన తెలియజేశారు అనంతరం ఆయనకు స్థానికులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ ప్రెసిడెంట్ కిష్టప్ప పంచాయతీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సోము సీనియర్ నాయకులు అంజినప్ప ఆదినారాయణప్ప ఆనందప్ప మాజీ సర్పంచ్ నారాయణప్ప మాజీ ఎంపిటిసి రామచంద్ర బాబు ఆనందప్ప పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు పాల్గొన్నారు

## 108 వాహనంలో ప్రసవం అయిన మహిళ



**రుద్రవరం మార్చి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం 108 వాహనంలో ప్రసవం జరిగి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 వాహనం ఈఎంటి ఎల్ శ్రీనివాసులు, పైలట్ నాగరాజు తెలిపారు. వారు మాట్లాడుతూ రుద్రవరం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన జయలక్ష్మి అనే మహిళ ప్రసారవేదనతో బాధపడుతుండగా వారి బంధువులు 108 వాహనానికి సమాచారం అందించారు అన్నారు. దీంతో అక్కడికి చేరుకొని వారిని వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా మార్గమధ్యలో మహిళ ప్రసవం అయిందన్నారు. దీంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారన్నారు. వీరిని 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేర్పించడం జరిగిందని 108 సిబ్బంది తెలిపారు.

# ఏప్రిల్ 14 బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేద్దాం





**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఎ సాధ్యమైంది బీసీ వి శివరామకృష్ణ**

**మడకశిర : ప్రజా జ్యోతి న్యూస్:మార్చి 28:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:మడకశిర మండలం వైబిహల్లి గ్రామస్తుల ముఖ్యంగా టీచర్ రంగనాథ్ మరియు జయరాం ఆహ్వానం మేరకు న్యాయవాది హైకోర్టు వ్యవస్థాపక అధ్యక్షులు బహుజన చైతన్య వేదిక శివరామకృష్ణ తన బృందంతో వైబిహల్లి గ్రామాన్ని సందర్శించి ఆర్డిటి కమిటీ కమ్యూనిటీ హాల్ నందు సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ వైబిహల్లి గ్రామంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గర్వంగా ఉందని బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవిష్యత్ తరాలు వారికి విగ్రహ రూ పంలో ఒక చైతన్య జ్యోతి వలె వెలుగునిచ్చే సూర్యుడని ఈ దేశంలో దళితులు చీకట్లో బతుకుతున్న కాలంలో ఒక సాధారణ దళిత కుటుంబంలో జన్మించిన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తను మరణించే నాటికి భారత దేశంలోనే కాకుండా ప్రపంచమే మహనీయుని కీర్తించే విధం గా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవించాడని కోట్లాది అభిమా నుల హృదయాల్లో కొలువైన దేవుడు డాక్టర్ బి ఆర్ అంబేద్క ర్ అని కావున అటువంటి మహనీయుని జయంతి కార్యక్ర మాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా జరుపుకోవడమే కాకుండా మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అంతేకాకుండా మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కలలగన్న సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్క బహుజన బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించి సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఉన్నత స్థానాన్ని చేరుకున్నప్పుడే ఈ దేశంలో సామాజిక న్యాయం సమాన హక్కుల సాధ్యమవుతాయని అప్పుడే అంబేద్కర్ కలలు కన్న సమాజం నిర్మించడానికి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా శివరామకృష్ణ పేర్కొనడం జరిగినది ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్ రాయలసీమ ఉపాధ్యక్షుడు చల్లపల్లి ఈశ్వర్ మడకశిర నియోజకవర్గ నాయకులు ఎల్లోటి హనుమంతు పెనుగొండ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి ఎన్మోదిరెడ్డిపల్లి సురేష్ చల్లపల్లి తిప్పన్న ఎల్లోటి అనిల్ మరియు వైబిహల్లి గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొనడం జరిగినది

## ప్రశాంతంగా జీవశాస్త్రం పరీక్ష నిర్వహణ.

**మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్.**



**ముత్తుకూరు ,మార్చి 28 (ప్రజాజ్యోతి)** ముత్తుకూరు మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో శనివారం జీవశాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖ తెలిపింది. ఈ సందర్భంగా 684 మంది విద్యా ర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ఐదు మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని మిగిలినవారు పరీక్ష రాసినట్లు మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్ వెల్లడించారు. పోలీస్ శాఖ బందోబస్తు మధ్య పరీక్ష జరిగిందన్నారు. ఈ నాలుగు కేంద్రాలను తనిఖీ చేసామని తనతో పాటు అధికారి హేమ సుందర్ ఉన్నట్లు పేర్కొన్నారు

## కడప నగరంలో తాగునీటి సమస్యలపై కమిషనర్ ప్రత్యేక దృష్టి



**కడప ప్రజాజ్యోతి మార్చి 28 మార్చి :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నేడు నగర పరిధిలోని ఎన్జీవో కాలనీని సందర్శించి, ఆ ప్రాంతంలో ఉన్న తాగునీటి సమస్యలపై ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా హౌస్ విజిట్ నిర్వహించిన కమిషనర్, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, నాణ్యత మరియు పంపిణీపై ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అదేవిధంగా, జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ చెరుకూరి శ్రీధర్ తో కలిసి టీడ్కో సముదాయాల్లో గృహాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇచ్చిన సూచనలు, ఆదేశాలను పూర్తిగా అమలు చేస్తామని అధికారులు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు వెల్లడించారు.

## క్షీరపురి లో కళా సాహితీ ప్రియులను అలరించిన "భువన విజయం "



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కె రామం.మార్చి 28. :** శ్రీరామనవమి పర్వదినం, ప్రపంచ నాటక రంగం దినోత్సవం సందర్భంగా పాలకొల్లుగా విలసిల్లుతున్న క్షీరపురిలో నిర్వహించిన భువనవిజయం సాహిత్య రూపక ప్రదర్శన కడు రసవత్తరంగా సాగి కళా, సాహితీ ప్రియులను అలరించింది..సంస్కార భారతి పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో,పాలకొల్లు క్షత్రియసంక్షేమపరిషత్,కాస్మో కల్చరల్,స్పోర్ట్స్ కాంప్లెక్స్ సంస్థల సౌజన్యంతో నిర్వహించిన" ఈ భువన విజయం" శ్రీరామచంద్రుని పాలనాకాలం నుండి తరతరాలుగా పరిఢవిల్లుతూ వస్తున్న మన భారతీయ సంస్కృతి,హైందవ ధర్మపరిరక్షణ ప్రధానాంశంగా నడచి ఆద్యంతం సదస్యులను చక్కగా ఆకట్టుకుంది.సంస్కారభారతి రాష్ట్ర అధ్యక్షులు డా.పి.వి. ఎన్.కృష్ణ శ్రీకృష్ణదేవరాయలుగా, గురుసహస్రావధాని డా.కడిమిళ్ళ వరప్రసాద్ మహామంత్రి తిమ్మరుసు గా, సంస్కార భారతి జిల్లా అధ్యక్షులు చేగొండి వి వి సత్యనా రాయణమూర్తి రామరాజ భూషణుడు గా వ్యవహరించగా మిగిలిన అష్టదిగ్గజ కవులు వారి వారి సమస్యాపూరణలతో,కావ్యగానాలతో శ్రోతలను చక్కగా అలరించారు.తొలుత శ్రీ చక్రావధానుల రెడ్డప్ప ధవేజీ కవులను వేదికపైకి స్వాగతించగా సంస్కారభారతి జిల్లా కోశాధికారి యర్రంశెట్టివేంకటరత్నం పండిత సత్కారాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు చేకూరి సూర్యనారాయణ రాజు, కాస్మో కల్చరల్ కాంప్లెక్స్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు లు పాల్గొన్నారు. బాబుశ్రీ, నెక్కంటి సుబ్బారావు,పొన్నాడ సుబ్రహ్మణ్యం, గుండారామకృష్ణ,పి. తిరుపతి రాజు,గంటా నాయుడువంగానరసింహారావు, రాయి సూరిబాబు,గంటా నాగరాజు సంస్కారభారతి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.రామ్జీ, రసధుని గౌ.అధ్యక్షులు శపెద్దిభొట్లలక్ష్మీనారా యణ,కారుమూరిశ్రీరాములు, బి.ఎస్.ఎన్.ఎల్ రాజు,చల్లా అన్నపూర్ణేశ్వరరావు,పోకల వెంకటేశ్వరరావుపెన్షనర్స్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎస్ ప్రతాప్ రాజు, జి ఎస్ ఎన్ మూర్తి, పోలిశెట్టి శ్రీ శ్రీ,దిరిశాల వెంకటేశ్వర రావు, కొలాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు..

## కూనవరం పడవ రేవులో వివాదం

**పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై సిపిఎం ఆగ్రహం**



**కూనవరం, మార్చి 28 (ప్రజా జ్యోతి):**కూనవరం మండలం లోని రుద్రంకోట పడవ రేవు నిర్వహణపై తీవ్ర వివాదం నెలకొంది. గత కొంతకాలంగా పేరుకుపోయిన బకాయిలు, అధికారుల నిర్లక్ష్యం, తాజా పరిణామాల నేపథ్యంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు తాళ్లూరి శ్రీనివాసరావు పంచాయతీ అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. పెరిగిపోతున్న బకాయిలు గత ఏడాదికి సంబంధించిన సుమారు రూ.14 లక్షల పాత బకాయిలు ఇంకా అలాగే ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే రూ.26 లక్షలకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు వెల్లడైంది. పడవ రేవు ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం వసూలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారుల వైఫల్యంపై ప్రశ్నలుకొత్తగా పడవ రేవు వేలం సమయం సమీపిస్తున్నప్పటికీ పాత బకాయిలను వసూలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని శ్రీనివాసరావు విమర్శించారు. ప్రతి నెలా వసూలు చేయాల్సిన రుసుమును ఎందుకు సకాలంలో వసూలు చేయలేకపోతున్నారని ప్రశ్నిస్తూ, ఈ వ్యవహారంలో ఏవైనా ముడుపులు అందుతున్నాయా అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులుబకాయిల వసూలు పేరుతో నేడు అధికారులు చేసిన హడావుడి వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పడవ నిర్వాహకులు మొండిగా వ్యవహరించి పడవను నిలిపివేయడంతో నదికి అటువైపు కుటుంబ సభ్యులు, ఇటువైపు ద్విచక్ర వాహనాలతో భర్తలు చిక్కుకుపోయి గంటల తరబడి ఇబ్బందులు పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు పలు డిమాండ్లు చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.పడవ సేవలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకుండా వెంటనే పునరుద్ధరించాలి అని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమైతే సీపీఎం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ప్రజా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయం వదిలేస్తూ, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## న్యూ ఆర్ఆర్ పేటలో వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**

**- శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపైన ఎల్లవేళలా ఉండాలి**

**- శ్రీరామనవమి పర్వదినం ధర్మం ,నీతి ,సత్యం మార్గంలో నడిపిస్తుంది**

**- చైర్మన్ ఎరుబోతు రమణారావు**





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో న్యూ ఆర్ఆర్ పేటలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, శ్రీరాముల వారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం మనకు ధర్మం, నీతి, సత్యం మార్గంలో నడవాలని గుర్తుచేస్తుందని తెలిపారు. శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలన్నారు. శ్రీరాముని జన్మదినం ఎంతో పవిత్రమైన దినమని ,ఆదర్శమైన జీవన విధానాన్ని గుర్తు చేస్తుందన్నారు. సీతారాముల కళ్యాణం ,రామనామ స్మరణతో పాపాలు తొలగిపోయి ,భక్తి ,నమ్మకం ,పెంపొందుతాయన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ,న్యాయబద్ధమైన పాలనకు ,కుటుంబ విలువలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- ప్రజలకు సంబంధించిన ప్రతీ సమస్యను బాధ్యతగా తీసుకుంటాం**

**- సంబంధిత అధికారులతో చర్చించు పరిష్కారం చూపించేందుకు కట్టుబడి ఉన్నాం**

**- ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**






**మంగళగిరి , ప్రజాజ్యోతి న్యూస్:**ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక ( గ్రీవెన్స్ ) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ , ఆనంద్ తో కలిసి ప్రజల నంది వచ్చిన వివిధ సమస్యల వినతులను శ్రద్ధగా స్వీకరించి ,వాటిపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన ప్రతీ సమస్యను బాధ్యతగా తీసుకుని ,సంబంధిత అధికారులతో చర్చిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతీ సమస్యకు పరిష్కారం చూపేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఐ.టీ.డీ.ఏపీ.ఓ దృష్టికి పాతకోట గ్రామ రహదారి సమస్య.

**పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.**



**అనంతగిరి మండలం. మార్చి 28. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. :** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి అనంతగిరి పాతకోట మాలింగ వలస. రేగం.తదితర గ్రామాలకు రహదారుల నిర్మాణం కొరకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు. మంజూరైన నిధులతో పనులు ప్రారంభించి అనంతరం పనులు నిలిపివేశారు. పనులు నిలుపుపై స్థానిక గ్రామాల ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ధర్నాలు.ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహించి రహదారుల పనులు పూర్తి చేయాలని సంబం ధిత అధికారులకు వినతి పత్రాలు ఫిర్యాదు రూపంలో అందజేశారు. అయినప్పటికీ స్పందన లేకపోవడంతో మండల బి.జె.పి పార్టీ ఉపాధ్యక్షుడు చిట్టం సింహాద్రి ఇటీవల కాలంలో పత్రికలను ఆశ్రయించి రహదారి నిర్మాణం పై వేడుకలు చేశారు. సమాచారం తెలుసుకున్న ఐ.టీ.డీ.ఏ పీ.వో శ్రీ పూజ కోట్లాది రూపాయల రహదారి నిర్మాణపు పనులు ఏ కారణం చేత జాప్యం జరుగుతుందని అధికారుల.తప్పిదమా కాంట్రాక్ట్ తప్పిదమా అనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు విశ్వనయ్యా సమాచారం. ప్రజల అవసరాల నిమిత్తం రహదారు నిర్మాణ పనులు చేపట్టవలసిందేననిఇందుకు తగిన చర్యలుపి.ఓ తీసుకుంటున్నట్లు తెలిసింది. ఏదేమైనాప్పటికీ త్వరగా పి.ఓ చర్యలు తీసుకొని రహదారి మోక్షం కలిగేలాచేయాలని ప్రజల కోరుతున్నారు.

## జాతీయ నీట్ గైనిక్ విభాగం లో 33 వ ర్యాంక్ సాధించిన డాక్టర్ శ్రీదేవి



**ఆళ్లగడ్డ మార్చి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని సి.పి తిమ్మారెడ్డి వీధికి చెందిన డాక్టర్ రాజేష్ రెడ్డి సతీమణి డాక్టర్ శ్రీదేవి 2026 సంవత్సరానికి గాను నీట్ జాతీయ స్థాయి సూపర్ స్పెషలిటీ గైనిక్ విభాగం లో 33 వ ర్యాంక్ సాధించి ఆళ్లగడ్డ కే గర్వకారణంగా నిలిచారు. తమిళనాడు వేలూరు లోని జ వీ జ కళాశాలలో గైనిక్ ఆంకాలజీ విభాగం లో ఆమె సీట్ సాధించినట్లు ఆళ్లగడ్డ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం యు) ప్రెసిడెంట్ డాక్టర్ సి.రాంగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికే గర్వకారంగా నిలిచిన డా .శ్రీదేవి ని డాక్టర్స్ అసోసియేషన్ అభినందించింది.

## వాయిదా పడ్డ పంచాయతీ మార్కెట్ వేలంపాటలు.



**రుద్రవరం మార్చి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మేదర పంచాయతీ మార్కెట్ వేలంపాటలు వాయిదా వేసినట్లు డి ఎల్ పి ఓ రాంబాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయతీ మార్కెట్ వేలంపాటలకు సంబంధించి వేలంపాటలు సర్పంచ్ బైరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఈ వేలం పాటల్లో ప్రజాప్రతినిధి పాల్గొని దినసరి, సంత మార్కెట్ వేలంపాట దక్కించుకోగా ప్రజాప్రతినిధులు వేలంపాటలో పాల్గొనకూడదని నిబంధనలు ఉండడంతో వేలం పాటలను రద్దు చేశామన్నారు. ఈ వేలం పాటలను తిరిగి ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని ఆయన తెలిపారు. వేలం పాటల్లో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వడ్డే రామకృష్ణ, సునీల్ కుమార్ రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ




**హోళగుంద మార్చ్ 28, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024–25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు 18 వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీవో విజయలలిత, ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ సందర్భంగా శనివారం ఈ సామాజిక తనిఖీ బహిరంగ సమావేశానికి ప్రిసైడింగ్ అధికారిగా డ్వామా పిడి మాధవీలత హాజరయ్యారు.. 2024–25 సంవత్సరం లో 1141 పనులు జరిగాయని రూ.151556151 రూపాయలను ఈ పనుల కోసం వినియోగించుకోబడ్డాయని వారు తెలిపారు. సామాజిక తనిఖీ లో రూ 13246 లు రికవరీకి చేపట్టామన్నారు.అలాగే రూ 13500 లను పెనాల్టీ గా విధించడమైనదన్నారు.ఈ మొత్తాన్ని సంబధిత సిబ్బంది నుండి రికవరీ చేయవలసినదిగా పిడి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి జిల్లా విజిలెన్స్ అధికారి షకీల బేగం, లోకేశ్వర్ ఏపీడి కాంతయ్య ఎస్ ఆర్ పి ఆదినారాయణ ఏ వి ఓ ఏ ఈ లు యమునప్ప , వర్మ ఏపీఓ లు తిమ్మారెడ్డి, భక్తవత్సలం, ఈసీ సూర్యప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్,మేట్లు, డిఆర్పీలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ముళ్ళపూడి శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం రాపాక గ్రామంలో తెలుగు ఉపాధ్యాయులు ముళ్ళపూడి శ్రీనివాస్ ను గ్రామస్తులు ఘనం గా సన్మానించారు. వృతి నిబద్ధతతో పనిచేయటం తో పాటు ప్రవృత్తిగా చిన్నారులకు భగవత్ గీత బోధిస్తున్నారని గ్రామ పెద్దలు కొనియాడారు. పిల్లలలో భక్తి భావాన్ని , ఆధ్యాత్మికను పెంపొందించేలా ముళ్ళపూడి శ్రీనివాస్ దంపతులు కృషి చేస్తున్నారన్నారు. గ్రామస్తులు , చిన్నారుల తో గీత పఠనం చేయించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మాస్టర్ ముళ్ళపూడి శ్రీనివాస్ దంపతులు తెలిపారు.

## ఆస్తి కోసం కన్న తల్లిని చంపిన కొడుకు అరెస్టు.



**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి = 28.:**బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు మండల కేంద్రంలో దారునం చోటుచేసుకుంది మద్యం మత్తులో ఆస్తి విషయంలో గొడవ పడి కన్న తల్లి ని పోతుల లక్ష్మిదేవిని హత్య చేసిన కుమారుడు రామాంజనేయులు (24)ను బనగానపల్లె పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు మార్చి నెల 19న నిందితుడు మద్యం మత్తులో తల్లిదండ్రుల పై దాడికి తెగబడ్డాడు ఈ ఘటనలో తల్లి మృతి చెందగా తండ్రి శేఖర్ తీవ్రంగా గాయపడ్డాడు నిందితునిపై కేసు నమొదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే "ఆపరేషన్ వజ్రపహార్" ప్రధాన లక్ష్యం

**హోళగుందలో పోలీసుల మెగా కార్డన్ సెర్చ్**
**సరైన పత్రాలు లేని 21 బైకులు స్వాధీనం**
**మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ**

**హోళగుంద, మార్చ్ 28,ప్రజా జ్యోతి న్యూస్–** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే "ఆపరేషన్ వజ్రపహార్" ప్రధాన లక్ష్యం అని పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య తెలిపారు.మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆధ్యర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్లలో శనివారం మెగా కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరామయ్య మాట్లాడుతూ ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా హోళగుంద మండల కేంద్రంలో శనివారం తెల్లవారుజాము నుంచే పోలీసు బలగాలు గ్రామంలోని పలు వీధుల్లో సోదాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు..తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు ఆర్ సి, ఇన్సూరెన్స్, లైసెన్స్ లేని 21 ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని హెచ్చరించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు జరగకుండా కఠిన




చర్యలు తీసుకుంటామని, ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని కోరారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించామనీ అన్నారు.గంజాయి , ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేపట్టినట్లు తెలిపారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా డి ఎస్ పి పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని డీఎస్పీ వెంకటరామయ్య తెలిపారు.ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, సి ఐ లు వేణుగోపాల్,జయన్న,పులశేఖర్,హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల,డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, ఈగల్ టీం పోలీసు సిబ్బంది,హోంగార్డులు పాల్గొన్నారు.

# ఆదివాసులను దూసించిన ప్రభుత్వ విఫ్,ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందళం అశోక్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ఆ ఎమ్మెల్యే తో సీఎం చంద్రబాబు నాయుడు ఆదివాసీ సమాజానికి బెశారత్తుగా క్షేమాపణ చెప్పించి టీడీపీ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి.....**
**ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా డిమాండ్....**

**కూనవరం,మార్చి28( ప్రజా జ్యోతి ) :** ప్రభుత్వ విప్ ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందళం అశోక్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ౘ క్రిమినల్ కేసులు పెట్టాలని, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా పత్రిక ముఖంగా డిమాండ్ చేసారు.ఒరిశా నుండి ఆంధ్ర ప్రాంతానికి వలస వచ్చి ఎస్టీ బెంతు ఒరియాలుగా చలామణి అవుతూ,తమ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న విషయాన్నీ చెప్పుకుందామని, శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బెందళం అశోక్ వద్దకు వెళ్ళిన ఆదివాసీ నాయకులను ఆఫ్ నాలెడ్జ్ పెలోస్, బ్లేడి బాస్టేట్స్ అంటూ అవమానకరంగా బూతులు తిట్టదమేమిటని,వెంటనే అతనిని ప్రభుత్వ విఫ్ పదవీ నుండి తొలగించి,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీౘక్రిమినల్ కేసులు పెట్టాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబబు నాయుడు ఏ రోజు కూడా ఆదివాసుల పట్ల అగౌరవంగా మాట్లాడలేదని, టిడిపి ప్రభుత్వంలో ఇలా కులాలను దూషిస్తూ మాట్లాడే వారికి స్థానం ఇవ్వరని ఆదివాసీ స మాజం కోరుకుంటుందని, బెశారత్తుగా ఏమ్మెల్యే అశోక్ తో ఆదివాసీ సమాజానికి క్షేమపన చెప్పించి అతనిని పార్టీ నుంచి తొలగించి పదవి నుంచి సస్పెండ్ చెయ్యాలని అనిల్ అన్నారు.వాస్తవానికి ఎమ్మెల్యే వెనకేసుకొస్తున్న వారు ఎస్టీ బెంతో ఒరియాలు కారని, ఒరిశా నుండి ఆంధ్ర ప్రాంతానికి వలస వచ్చిన బిసి–ఎ (వడ్డి) కులానికి చెంది వారన్నారు. వీరు ఆంధ్రలో ఎస్టీ బెంతో ఒరియలుగా చలామణి కావడానికి చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికే చాలా మంది ఎస్టీ బెంతో ఒరియాలుగా నకిలీ సర్టిఫికెట్స్ తో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. వీరిని ఎస్టీ జాబితాలో తీసుకు రావడానికి ఇటివలే అసెంబ్లీ డిప్యూటి స్పీకెర్ రఘురామకృష్ణం రాజుని కలిసి, ఎస్టీ బెంతో ఒరియాలుగా గుర్తించాలని ప్రభుత్వ విఫ్ బెందేలం అశోక్ కోరరారు. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి, ఇతర ఆదివాసి సంఘాల ప్రతినిదులు ఎమ్మెల్యేను కలిసి తమ అభ్యంతరాలు వేవనేత్తారు. తన వద్ద సరియైన సమాదానం లేక, సహనం కోల్పోయి కొపోద్రిక్తుడై ఎమ్మెల్యే బూతులు తిడుతూ రెచ్చిపోయరు. ఇది ప్రజా ప్రతినిధి లక్షణం కాదని, తక్షణమే ప్రభుత్వ విప్ పదవి నుండి పోలగించాలని కోరారు.నకిలీ బెంతో ఒరియాల విషయంలో టిసిఆర్ౘటిఐ, రెవెన్యూ శాఖలు జరిపిన విచారనలలో కూడా వీరు ఎస్టీ బెంతో ఒరియాలు కరని, ఒరిశా నుండి ఆంధ్ర ప్రాంతానికి వలస వచ్చిన బిసి–ఎ (వడ్డి) కులానికి చెంది వారని గుర్తించిందని, ప్రభుత్వ విఫ్ బెందేలం అశోక్ తన రాజకీయ అధికారాన్ని ఉపయోగించి 27 వేల మంది నాన్ ట్రైబల్స్ ని అక్రమంగా ఎఎస్టీలలో కలపాలని చూస్తున్నారని ఆదివాసీ జెఎసి బృందం మండిపడింది. ఎమ్మెల్యే బెందళం అశోక్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ౘ క్రిమినల్ కేసులు పెట్టాలని, ప్రభుత్వం కేసు నమోదు, చర్యలు తీసుకోవడంలో తాత్సారం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## వ్యర్థాల వర్గీకరణతోనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం: జేసీ భావన వశిష్ట



**బాపట్ల మార్చి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట పిలుపునిచ్చారు. చెరుకుపల్లిలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో అధికారులు, విద్యార్థులు, అంగన్వాడీ, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి, మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.జేసీ మాట్లాడుతూ ప్రతి మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్ అంశంపై ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేరు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఇంటింటా బయోగ్యాస్ ఉత్పత్తి ద్వారా గ్యాస్ అవసరాలను తీర్చుకోవచ్చని, స్వచ్ఛ రథాల ద్వారా పొడి చెత్తను విక్రయించి ఆదాయం పొందవచ్చని సూచించారు.ఆర్డీవో పి.శ్రీదేవి ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, గోనిసంచులు వినియోగించాలని పిలుపునిచ్చారు.

## దుకాణాలలో తూనికల కొలతలను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు



**ఆళ్లగడ్డ మార్చి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో శనివారం జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. డోన్ లీగల్ మెట్రాలజీ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో పలు దుకాణాలలో కాటాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పుడు తూకాలతో మోసాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణదారులు కాలం చెల్లిన తినుబండారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వస్తువు పైన తయారు చేసిన తేదీ, ఎక్స్పరి డేటు, ఎమ్మార్పీ ధరలు తప్పనిసరిగా ముద్రించి ఉండాలని తెలిపారు. ఆళ్లగడ్డ పటంలోని పలు దుకాణాలలో వినియోగదారులకు కాలం చెల్లిన వస్తువులను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ నేపథ్యంలో తాము ఇక్కడికి తనిఖీలకు రావడం జరిగిందని తెలిపారు.దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని లైసెన్సులు తప్పక కలిగి ఉండాలని, తూనికలకు సీల్ లు వేయించుకోవాలని డోన్ లీగల్ మెట్రాలజీ అధికారి నాగరాజు సూచించారు.

# పిఆర్సీని అమలు చేసేవరకు పోరాటం ఆగదు

–ఏప్రిల్ 1 న కలెక్టరేట్ వద్ద దీక్షలను జయప్రదం చేయండి

–యుటిఎఫ్ కడప జిల్లా శాఖ హెచ్చరిక.

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (ప్రజా జ్యోతి) :** 12వ పిఆర్సీని అమలు చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించే వరకు పోరాటం ఆగదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు హెచ్చరించారు. శనివారం సాయంత్రం కడప లోని యుటిఎఫ్ భవన్లో ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పిఆర్సీని అమలు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్నదని, పిఆర్సీ అమలు చేయకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టగానే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను చెల్లిస్తామని పేర్కొన్న కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా పిఆర్సీని అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కనీసం పిఆర్సీ చైర్మన్ ను కూడా నియమించకుండా కాలయాపన చేయడం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 8500 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారని, ఇంకా 30 వేల కోట్ల పైబడిన బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉందని చెబుతున్న కూటమి ప్రభుత్వ పెద్దలు, సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించుకోవడంలో ఆంతర్యం ఏమిటని వారు నిలదీశారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో, ప్రజలలో భాగమనే విషయాన్ని గుర్తెరిగి నడుచుకోవాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రతిపక్ష హోదాలో హామీలిచ్చిన కూటమి పెద్దలు అధికారం చేపట్టాక ఇచ్చిన హామీని విస్మరించడం ఉద్యోగులను వంచించడమేనన్నారు. సిపిఎస్ రద్దు విషయంలో ఈ రెండేళ్ల కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని వారు పేర్కొన్నారు. డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని పేర్కొన్న కూటమి నేతలు, మూడు డిఏలను చెల్లించకుండా పెండింగ్లో ఉంచడం విడ్డూరంగా ఉందన్నారు. కరోనాలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం తగదన్నారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం కరుణ చూపడం లేదన్న విషయం స్పష్టమవుతున్నదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన సరెండర్ లీవులు మూడేళ్లుగా చెల్లింపులకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, ఉద్యోగుల పట్ల కఠిన వైఖరి అవలంబించిన పాలకులు ఏమయ్యారో అందరికీ తెలు సన్నారు.



చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని ఉద్యోగ, ఉపాధ్యాయులు పట్టం కడితే, ఉద్యోగుల పట్ల ఏ విజన్ కనప రచకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ 12వ పిఆర్సీని ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి నిర్ణీత గడువులోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం మరింత తీవ్రతమవుతుందని హెచ్చరించారు. వీటి సాధన కోసం ఏప్రిల్ 1వ తేదీ జిల్లా కలెక్టరేట్ వద్ద జరగనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహమ్మద్, జి.గోపీనాథ్, డి.సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మహబూబ్ బాషా, శివకుమార్, రామ కేశవ, శివ శంకర్, లక్ష్మీనారాయణ, కిరణ్ బాబు పాల్గొన్నారు.

# పెద్దనాపల్లిలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు

--గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహణ

--జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ,జ్యోతుల నెహ్రూ

–నాటక రంగానికి కొత్త ఊపు తీసికొస్తున్న బుజ్జికి ఎమ్మెల్యేలు అభినందన

**కాకినాడ జిల్లా మార్చి 28( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని 103 వ సీతారాముల కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పర్యవేక్షణలో గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటికల పోటీలు" శుక్రవారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు,జగ్గంపేట ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ,జ్యోతుల నెహ్రూ,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి బాబీ



కూటమి శ్రేణులతో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నాటిక పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఎంపీపీ బుజ్జి ఆధ్వర్యంలో కళా పరిషత్ నిర్వాహకులు సుంకర సత్తిబాబు తదితరులు ఘనంగా సన్మానించగా మొదటిగా ప్రదర్శించిన "ఇంద్రప్రస్థం" నాటికను ఎమ్మెల్యేలు తిలకించారు.నాలుగు రోజుల పాటు జరిగే ఉభయ రాష్ట్రాల నాటికల పోటీల్లో తొమ్మిది నాటికలు ప్రదర్శించడం జరుగుతుందని కళా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కళాపరిషత్ ద్వారా కళాకారులను గుర్తించి నాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్న గొల్లపల్లి బుజ్జి అభినందనీయుడన్నారు.కళారంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పర్వత సురేష్, యాళ్ల జగదీష్, గొంతిన సురేష్, పెంటకోట మోహన్, బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి, బ్యాంక్ రాజు, బస్సా ప్రసాద్, సూతి బాబులు, ధనేకుల భద్రం, జిగటాపు సూరిబాబు, నూకతాటి ఈశ్వరుడు, గంగిరెడ్ల మణికంఠ, పలివెల శ్రీనివాస్, పలివెల వెంకటేష్, వనుం మంగ, బచ్చల నాగశివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా పరిషత్ సమావేశంలో గల మెత్తిన సి.పి.ఎం పార్టీ నాయకుడు.

అనంతగిరి మండల జడ్పీటిసి గంగరాజు.

అల్లూరి జిల్లా వైద్య శాఖ అధికారి పని తీరుపై ఆగ్రహం.

తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్.



**అనంతగిరి మండలం మార్చి 28. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** విశాఖపట్నం జిల్లా కేంద్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన శనివారం నాడు ఉమ్మడి జిల్లా సర్వసభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనంతగిరి మండల జడ్పీటిసి సభ్యుడు సిపిఎం పార్టీ నాయకుడు దిసరి గంగరాజు మాట్లాడుతూ అనేక సమస్యలపై పరిష్కారం కోరుతూసభలోగల మెత్తారు ముందుగా అనంతగిరి మండలంలో జే.జే పథకం కింద నాలుగు కోట్ల రూపాయల నిధులతో 80.గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించలేదని. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా 35. కోట్ల రూపాయలు నిధులతో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించవలసి ఉందని అనంతగిరి మండలం.అనంతగిరి గ్రామ పంచాయతీ పరిధి పాతకోట. రేగం.నందిగుమ్మి.తేనెపుట్టు. తలారిపాడు తదితర గ్రామాల రహదారుల నిర్మాణ పనులు నిలిపివేసి ఉన్నారని తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సభలో డిమాండ్ చేస్తూ కోరారు. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య శాఖ అధికారి పనితీరుసక్రమంగా లేదని సభలు.సమావేశాలకు హాజరు కాకుండా గైర్హాజర్ అవుతారని జ.డ్పి.టి.సి గంగరాజు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అధికారి తీరుపై జ.డ్పి.టి.సి సభ్యులు మొత్తం తీర్మానం చేశారని గంగరాజు శనివారం నాడు అనంతగిరిలో ప్రజాజ్యోతి దినపత్రికకు కలిసివివరించారు. కవర్ల పంచాయతీ పరిధి నక్కులమామిడి గ్రామానికి రహదారి నిమిత్తం నిధులు కేటాయించాలని ఎగువశోభప ంచాయతీ పరిధి మరద గూడ కాఫీ ప్లాంటేషన్ నుండి జామిగూడా. కమలాపురం. పూలు గూడ గ్రామాలకు బీటీ రోడ్ సౌకర్యం కల్పించాలని జిల్లా పరిషత్ అధ్యక్షురాలను కోరారు. ఈ విధంగా అనేక ప్రజా సమస్యలపై సమావేశంలో ప్రస్తావించడం జరిగిందని జిల్లా పరిషత్ అధ్యక్షులు. జిల్లా కలెక్టర్లు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి నట్లు జడ్పిటిసి గంగరాజు వెల్లడించారు. సమావేశానికి జడ్పిటిసి సభ్యులు. జిల్లా అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.

## విద్యార్థులే పరిశుభ్రత మార్గదర్శకులు కావాలి -- ఆర్డీవో గ్లోరియా




**బాపట్ల మార్చి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం భాగంగా బాపట్ల పట్టణంలోని అక్బర్‌పేటలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల మహిళా పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి. గ్లోరియ, పురపాలక కమిషనర్ జి. రఘునాథ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఇంటి నుంచే చెత్త వేరు చేసే అలవాటు మొదలైతే పట్టణం పరిశుభ్రంగా మారుతుందని తెలిపారు. విద్యార్థులు సమాజంలో మార్పు తీసుకురాగల శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు.కమిషనర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రతను రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. తడి, పొడి, హానికర వ్యర్థాలను వేరు చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమం అనంతరం ప్రిన్సిపాల్ ఏ.వి. పద్మావతి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు పి. నారాయణ భట్టు, ఏఈ చల్లా శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు పైన దాడి హేయమైన చర్య



: జనసేన ప్రధాన కార్యదర్శి సంజయ్

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వేలేరుపాడు : 28 మార్చి వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ):** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆకివీడు పెదపేటలోని రామాలయాన్ని రాష్ట్ర డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణం రాజు దర్శించుకునే సమయంలో జరిగిన దాడిని జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నామని వేలేరుపాడు ప్రధాన కార్యదర్శి మేచినేని, సంజయ్ ఒక ప్రకటన లో తెలిపారు, రఘురామ కృష్ణం రాజు కాన్వాయ్‌పై రాళ్లతో దాడికి దిగడం అత్యంత దారుణమైన చర్య అని,ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు చోటు లేదన్నారు . డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉన్న వ్యక్తిపై దాడి చేయడం హేయమైన చర్య అని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నానన్నారు,పవిత్రమైన శ్రీరామ నవమి పర్వదినం రోజున జరిగిన ఈ దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు

# పుట్టపర్తి సాహిత్య సేవలు చిరస్థాయి: ఎస్పీ



**బాపట్ల మార్చి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** తెలుగు సాహిత్యానికి విశిష్ట కీర్తి తీసుకొచ్చిన పుట్టపర్తి నారాయణాచార్యుల సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అన్నారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పుట్టపర్తి బహుభాషా కోవిదుడిగా సాహిత్య ప్రపంచంలో అగ్రగామిగా నిలిచారని తెలిపారు.తెలుగు, సంస్కృతం సహా పలు విదేశీ భాషల్లో ప్రవీణత సాధించి అనేక రచనలు చేసి సాహిత్య శిఖరాగ్రాన్ని అధిరోహించారని చెప్పారు. శివతాండవం వంటి కావ్యాలు ఆయన సాహిత్య ప్రతిభకు ప్రతీకలని కొనియాడారు.పద్మశ్రీ వంటి పురస్కారాలు ఆయన కీర్తిని మరింత వెలుగులోకి తీసుకువచ్చాయని తెలిపారు. యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని కృషి చేస్తేనే విజయాలు సాధ్యమవుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి పి.జగదీష్ నాయక్ సహా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ కు మాతృ వియోగం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (ప్రజా జ్యోతి) :**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ గారి తల్లి దాసరి ఆదిలక్ష్మి మృతి చెందారు. ఆమె భౌతిక కాయానికిశనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి చాంద్ భాషా , కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరివెంకటేష్ 25 సంవత్సరాల పాటు వ్యవసాయ కార్మిక సంఘంలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు వారి తల్లి ప్రోత్సహిస్తూ పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు సాగు భూములు ఉపాధి పనులు సమస్యలపై సపోర్టుగా పోరాడాలని నిలబడాలని పదిమంది కోసం సపోర్టుగా నిలబడాలని కోరుకునేది అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అట్లూరు మండల కార్యదర్శి ఈ రమణయ్య సిద్ధవటం నాయకులు సురేష్ బాబు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవికుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని విజయ్ సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు చేతి వృత్తిదారుల సంఘం నాయకులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమం. క్రిష్టిపాడు




**దొర్నిపాడు. ప్రజాజ్యోతి. మార్చి 28. ( టి. అఖిల్ రిపోర్టర్ ):** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. తడి చెత్త. పొడి చెత్త. హానికర చెత్త. ఇలా ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా. గ్రామంలోని ప్రజలు అందరు కృషి చెయ్యాలని పంచాయతీ సెక్రటరీ ఓబులేసు తెలిపారు. ఇందులో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో. పంచాయతీ సెక్రటరీ. ఓబులేసు. అగ్రికల్చర్. సుబ్బారాయుడు. వైద్య సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేగం గ్రామఎం.పీ.పీ పాఠశాల మహిళా ఉపాధ్యాయు లు శనివారం నాడు విధులకు గైరహాజరు. 42 మంది విద్యార్థులకు ఐదుగురు విద్యార్థులు హాజరు.



**అనంతగిరి మండలం మార్చి 28. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** ఒంటిపూట బడులు అయినప్పటికీ ఉపాధ్యాయులు ఎంత నిర్లక్ష్యంగా.ఎంత అశ్రద్ధగా విధులు పట్ల. గిరిజన విద్యార్థుల పట్ల ఉన్నారొఅర్థం చేసుకోవచ్చు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి రేగం గ్రామ ఎం.పీ.పీ పాఠశాల కు ఇద్దరు మహిళ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో సుమారు 42.మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వం వేసవినిదృష్టిలో పెట్టుకొని ఒంటిపూట బడుల నిర్వహణ కార్యక్రమం చేపట్టింది ఒంటిపూట బడులు నిర్వహించడంలో కూడా సదరు మహిళా ఉపాధ్యాయులు విధులు పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు శనివారం నాడు విధులకు హాజరు కాకుండా ఇద్దరు మహిళా ఉపాధ్యాయులు ఎగనామం పెట్టారని ఐదుగురు విద్యార్థులు హాజరయ్యారని భాష వాలంటరీ ద్వారా పాఠశాల నడిచిందని విద్యార్థి సంఘం నాయకుడు బద్నాయిని చంటి శనివారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకు తెలిపారు. రేగంపాఠశాల ఉపాధ్యాయులు తరచూ విధులకు ఎగనాము పెడుతున్నట్లు సమాచారం ఉందని చంటి అన్నారు. ఫోటోలు ఆధారంగా జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం






**మోతిగూడెం ప్రజాజ్యోతి మార్చి 28 :**డొంకరాయి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్. రఘుబాబు ఆధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ సభ్యుడు కరకా వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏఎన్ఎం సునీత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చదివించగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎంపీటీసీ వెంకటరమణ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశం, రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. వారి సంకల్పానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.పరిశుభ్రత అలవాటు చిన్ననాటి నుంచే అలవర్చుకుంటే ఆరోగ్యంగా ఉండి జీవితంలో విజయాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆశ్రమ పాఠశాల పరిసరాలను శుభ్రపరచి బ్లీచింగ్ చల్లారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణతోనే ప్రాణ రక్షణ: సీఐ రాంబాబు



**బాపట్ల, మార్చి 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ధరించడం కీలకమని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పేర్కొన్నారు. శనివారం చీల్ రోడ్డు సెంటర్ వద్ద హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.అలాగే సెల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని, వాహనాల మధ్య సరైన దూరం పాటించాలని తెలిపారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్, ఉమెన్ ఎస్సై నశ్రీన్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, వాహనదారులు పాల్గొన్నారు.

# సామాన్యుడి నుండి ఆదర్శ సర్పంచిగా కత్తిపూడి సర్పంచ్ కొల్లు సత్యనారాయణ

--అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ కు,గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

--ఎమ్మెల్యేగా పర్వత ఉన్న సమయంలో గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం

--అందరి సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు

--పాలనలో సహకరించిన అధికారులకు,ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

--సర్పంచ్ కొల్లు సత్యనారాయణ



**కాకినాడ జిల్లా మార్చి 28( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన కత్తిపూడి సర్పంచ్ కొల్లు సత్యనారాయణ తన 5 ఏళ్ల పాలనలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శ నాయకుడిగా నిలిచారు.గ్రామ సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారు.కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి మేజర్ పంచాయితీకి 5 సంవత్సరాల కిందట జరిగిన ఎన్నికలలో బిసి రిజర్వేషన్ రావడంతో అప్పటి ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ స్థానిక నాయకులు,గ్రామ ప్రజలతో పలుమార్లు చర్చించి రాజకీయ అనుభవం లేకున్న యాదవుల కుటంబం నుండి యువకుడు,సామాన్యుడైన కొల్లు సత్యనారాయణని సర్పంచ్ అభ్యర్ధిగా నిలబెట్టి గ్రామ ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజారిటీతో గెలిపించడం జరిగింది.గ్రామంలో స్థానిక పెద్దలు,పంచాయతీ కార్యవర్గ సభ్యులతో కలిసి అప్పటి ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్ సహకారంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి,దశబ్దాల కాలం నుండి కాకినాడ రోడ్డులో వర్షం వస్తే వీధులు,ఇళ్ల ఆ వర్షపు మురుగు నీటితో దర్శనం ఇచ్చేవి.రోజుల తరబడి అనేక వ్యాధులు బారిన పడుతూ ఉండటాన్ని గమనించిన సర్పంచ్,ప్రజల యొక్క ఇబ్బందులు అప్పటి ఎమ్మెల్యే పర్వత దృష్టికి తీసుకువెళ్లి సుమారు 60 లక్షల రూపాయలతో గ్రామం చివరి వరకూ డ్రైను నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించడంలో సఫలమయ్యారు.అలాగే గ్రామంలో పంతం వారి మెట్టపై,దొర చెరువు తదితర ప్రాంతాల్లో మంచినీటి సమస్యను 1 కోటి 20 లక్షల రూపాయలతో కొత్త వాటర్ ట్యాంక్స్ నిర్మించి ఆ ప్రాంతంలో ప్రజలు దాహార్తిని తీర్చారు.ఇంటి ఇంటికి కుళాయిల కలెక్షన్లు ఏర్పాటు చేసి ప్రజలకు మంచి చేసారు.నాడు నేడు ద్వారా గ్రామంలో ఉన్న మూడు పాఠశాలని అభివృద్ధి చేసి విద్యార్థులు ఎదురుకొంటున్న పలు సమస్యలు పరిష్కరించారు.గ్రామంలో తమ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ గ్రామాన్ని శుభ్రంగా ఉండేటట్లు ప్రణాళికతో ముందుకు సాగారు.గ్రామంలో అవసరమైన చోట డ్రైనేజీ,సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చారు.గ్రామంలో ఉన్న అన్ని కులాలకి సంబంధించిన స్మశాన వాటికలను శుభ్రం చేసి అక్కడ బోర్లు వేయించి,స్నానాలు చేసేందుకు వీలుగా ట్యాంకును నిర్మించారు.సచివాలయ నిర్మాణాలు,రైతు భరోసా కేంద్రాలు,వెల్నెస్ సెంటర్స్ నిర్మాణంలో పూర్తి సహాయ సహకారాలు అందించి,వీటి నిర్మాణానికి స్థలాలు లేకున్న గ్రామంలో దాతలు,పెద్దలతో మాట్లాడి స్థలాలు ఇచ్చేందుకు ఒప్పించి ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించి భవనాలు నిర్మాణానికి తోడ్పాటు అందించారు.సిబ్బందికి జీతాలు విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జీతభత్యాలు తమ సొంత డబ్బులు చెల్లించేవారు.అధికారులకు, తమ సిబ్బందికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చి వారి అధికారినికి సహకరించేవారు.సేవా దృక్పధం కలిగిన ఆయన అవినీతి మచ్చ లేకుండా గ్రామాన్ని అభివృద్ధిపరిచారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాభివృద్దే ధ్యేయంగా సంతకాలకే పరిమితం అయినా కేవలం 3 ఏళ్ళ తమ పాలనలో అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన గర్వంగా చెప్పుకుంటారు.నాకు 5 సంవత్సరాలు సహకరించిన అధికారులకు, ప్రజలకు, నాయకులకు, పంచాయితీ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడంలో సత్తిబాబు ప్రత్యేక శ్రద్ధ చూపించారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి గ్రామ ప్రజల మన్ననలు పొందదారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొల్లు సత్యనారాయణ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన అప్పటి ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్ర ప్రసాద్ కి,అలాగే నన్ను నమ్మి ఎన్నుకున్న గ్రామ ప్రజలకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. వారి నమ్మకమే నాకు బలం" అని తెలిపారు.గ్రామాభివృద్ధి కోసం 5 ఏళ్ల పాటు అహర్నిశలు శ్రమించిన సత్తిబాబు సేవలను గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు.సామాన్యుడైనా సంకల్పం ఉంటే గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించవచ్చని ఆయన నిరూపించారని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## మూడు రాజధానుల నిర్ణయాన్ని అప్పట్లోనే నేను వ్యతిరేకించా

:అసెంబ్లీలోఎమ్మెల్యే వసంత...!!





**జి.కొండూరు:( మార్చి 28,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలో అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై మాట్లాడుతూ...ఏపీ భవిష్యత్తును నిర్ణయించే చారిత్రక తీర్మానం అమరావతి రాజధానికి చట్టబద్ధత అన్నారు.అలాగే అమరావతి రాజధాని ఆంధ్రుల ఆకాంక్ష అని, అప్పట్లో మూడు రాజధానుల నిర్ణయాన్ని తను వ్యతిరేకించానని తెలిపారు.2019 నుంచి 24 వరకు అప్పట్లో దురదృష్టవశాత్తు తను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని,అప్పట్లో ఇదే సభలో మూడు రాజధానుల గురించి ప్రస్తావించగానే భస్మాసురుడు తన నెత్తిన తనే చెయ్యి పెట్టుకుని నాశనం అయిన చందంగా ఇది జగన్ పతనానికి దారి తెస్తుందని చెప్పానన్నారు.అలాగే ఇదిలా ఉంటే మూడు రాజధానులు అంశంపై జగన్మోహన్ రెడ్డి నివాసంలో కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్యేలు, ప్రముఖులతో జరిగిన సమావేశంలో కూడా తాను ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించానన్నారు. అమరావతిని చంపటం సరైన నిర్ణయం కాదని, ఇది వైసీపీని తీవ్రంగా దెబ్బతీస్తుందని హెచ్చరించినట్లు వివరించారు.అలాగే 2018లో కూడా వైసీపీలో చేరేముందు కూడా జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధానిలో మార్పు లేదని తను ఇల్లు ఇక్కడే కట్టుకుంటున్నానని, చంద్రబాబు కే ఇక్కడ సొంత ఇల్లు లేదని చెప్పారన్నారు. దీన్ని తను ఆ సమావేశంలో ప్రస్తావించగా అంబటి రాంబాబు కూడా జగన్మోహన్ రెడ్డి ఇంట్లో ఉండి ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తావా..? అని తనను వారించినట్లు పేర్కొన్నారు. మల్లాది విష్ణు కూడా తన నిర్ణయాన్ని ఏకీభవిస్తున్నట్లు సమర్థించారని అన్నారు. ఇదే సమావేశంలో ఇప్పటి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు , మంత్రి పార్థసారథి కూడా ఉన్నారని గుర్తు చేశారు.అలాగే అమరావతిని రాజధానిని తరలించడానికి ససేమిరా అంగీకరించనని తన నిర్ణయాన్ని ఖరాఖండిగా తేల్చి చెప్పినట్లు స్పష్టం చేశారు. ఈ విషయంపై అదే రోజు సాయంత్రం తన తండ్రి వసంత నాగేశ్వరరావు కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని చెప్పారని అన్నారు. కానీ అప్పట్లో తను రాజీనామా చేస్తే దీనిపై రెఫరెండం పెట్టి జగన్మోహన్ రెడ్డి తనకున్న అధికార బలంతో, డబ్బుతో ఉపఎన్నికలో వేరే అభ్యర్థిని గెలిపిస్తే మళ్ళీ అమరావతికి తీవ్రనష్టం కలిగిస్తుందని, అందువల్లే తను రాజీనామా చేయలేదని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్పష్టం చేశారు.అలాగే ఏపీలో ఉన్న డబ్బు అంతా ఊడ్చి పెట్టి అమరావతిని అభివృద్ధి చేస్తున్నారని అప్పట్లో చంద్రబాబు పై దుష్ప్రచారం చేశారని అన్నారు. ఒక దార్శనికుడిని నమ్మి 34వేల ఎకరాలు రైతులు ఆయన చేతిలో పెట్టారంటే సీఎం చంద్రబాబు విజనరీ, రైతులకు ఆయనపై ఉన్న నమ్మకానికి అద్దం పడుతోందన్నారు. అమరావతి రాజధాని వల్ల రూ.14వేల కోట్ల కంటే మరింత ఎక్కువగా ఆదాయం వస్తుందన్నారు. తెలంగాణాకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, కర్ణాటకకు బెంగుళూరు తరహాలో నవ్యాంధ్రప్రదేశ్ కు అమరావతి నిలుస్తుందన్నారు.మూడు రాజధానులు అంటే ఒక అయోమయం అని, ఇది ఒక వంచన అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణతో పరిశ్రమలు నెలకొల్పడంతో విస్తారంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అన్ని జిల్లాలు, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, కేంద్రం సహకారంతో, కూటమి ప్రభుత్వ హయాంలో అమరావతి అభివృద్ధి చెందాలని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, రాజధాని రైతుల కలలు నెరవేరాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అసెంబ్లీలో మాట్లాడారు.

## గుమ్మనూరు ఈశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పామిడి నూతన ఎస్సై



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** ఈరోజు పామిడి పట్టణ పోలీస్ స్టేషన్ నందు నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రాఘవేంద్రప్ప గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియజేయడం జరిగినది..

## తస్మాత్ జాగ్రత్త....మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష విధించిన న్యాయస్థానం.....

30 రోజులు జైలుశిక్ష...3,000/-జరిమాన



**బనగానపల్లె ప్రతినిది. ప్రజా జ్యోతి మార్చి =28 :** కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్నటి దినం సబ్ ఇన్స్పెక్టర్ నగీన గారు మరియు వారి సిబ్బందితో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించుండగా టిప్పర్ డ్రైవర్ ఎ. చిన్న ఆంజనేయులు వయస్సు 46సంలు, తండ్రి చెన్నప్ప, సిద్దయ్య గుట్ట కాలనీ, ధర్మవరం పట్టణం, అనంతపురం జిల్లా అను వ్యక్తికి డ్రంకన్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు నిర్ధారణ కావడంతో సదరు వ్యక్తిని అదుపులోనికి తీసుకొని నేడు బనగానపల్లె జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు లో హాజరు పెట్టగా జీఖీజవీ కోర్టు మెజిస్ట్రేట్ గారు ముద్దాయిని విచారించి, ఒక నెల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.3,000/- జరిమాన విధించడం జరిగింది.కోర్టు ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల పోలీసులు ముద్దాయిని ఆళ్లగడ్డ సబ్ జైలుకు తరలించినారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,కొలిమిగుండ్ల UPS.

# రాజమండ్రి సెంట్రల్ జైలును సందర్శించిన రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యులు

**జైలులో ఖైదీలకు అందుబాటులో ఉన్న చదువుకొనే అవకాశాలను పరిశీలించారు.**

**ఖైదీలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.**

**ఖైదీలు తమ కుటుంబ సభ్యులతో మాట్లాడటానికి జైలు అధికారులు కల్పిస్తున్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నారు**

**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :** తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యులు శ్రీ కర్రక మల్లేశ్వరరావు, శ్రీమతి కాకి లక్ష్మి గారు శనివారం రాజమండ్రిలోని పురుషుల మరియు స్త్రీల కేంద్ర కారాగారాలను సందర్శించారు. ఈ సందర్భంగా జైలు అధికారుల నుంచి వారికి ఘన స్వాగతం లభించింది.

**ఖైదీల యోగక్షేమాలపై ఆరా** …సందర్భనలో భాగంగా కమిషన్ సభ్యులు జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలతో నేరుగా మాట్లాడి, అక్కడ వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

**వసతులు:** జైలు సిబ్బంది ప్రవర్తన, అందిస్తున్న భోజనం నాణ్యత మరియు వైద్య సేవలపై ఆరా తీశారు.

**సంప్రదింపులు:** కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు కల్పిస్తున్న అవకాశాల గురించి అడిగారు.

**విద్య మరియు శిక్షణ:** జైలులో చదువుకోవడానికి ఉన్న వసతులు మరియు అందుతున్న వృత్తి విద్యా కోర్సుల వివరాలను తెలుసుకున్నారు.

**వృత్తి విద్యా కేంద్రాల పరిశీలన** ?అనంతరం, ఖైదీల ఉపాధి కోసం ఏర్పాటు చేసిన మగ్గం మరియు బ్లాక్ ప్రింటింగ్ విభాగాలను కమిషన్ సభ్యులు స్వయంగా పరిశీలించారు. ఖైదీలకు నేర్పిస్తున్న నైపుణ్యాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. శిక్షా కాలం తర్వాత ఖైదీలు బయట గౌరవంగా బతికేలా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైలు ఉన్నతాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి=28 :** నేడుఉదయం 09:00 గంటలకు మంత్రి గారి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీకి చెందిన మండల, గ్రామ స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి బీసీ జనార్ధనరెడ్డి పిలుపునిచ్చారు

# శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించమని ఎస్పీ హెచ్చరిక



**బాపట్ల మార్చి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో బైండోవర్ బాండ్ నిబంధనలను ఉల్లంఘించిన ఐదుగురిపై జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.నిబంధనలు అతిక్రమించిన వారిలో ముగ్గురిని అరెస్ట్ చేసి 30 రోజుల రిమాండ్‌కు తరలించగా, మరో ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున భారీ జరిమానా విధించారు. స్టువర్టుపురం ప్రాంతానికి చెందిన అంగడి గౌతమ్,! బ్రూస్లీ, మెండ్రగుత్తి ప్రతాప్, అంగడి చంద్రబాబు, అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. రేపల్లె పట్టణానికి చెందిన ఆల రాజపాల్, చిత్రాల ఒబేదు లకు జరిమానా విధిస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానా లేదా రిమాండ్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణకు కూడా వెనుకడబోమని పేర్కొన్నారు.జిల్లాను నేరరహితంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై 112 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# గొల్లప్రోలు న్యూ కాలనీ నీ సందర్శించిన మాధురి విద్యాలయ అధినేత జనసేన పార్టీ సీనియర్ నాయకులు కడారి తమ్మయ్య నాయుడు.

**న్యూ కాలనీ పర్యటించిన నేపథ్యంలో అక్కడ ప్రజలను సమస్యల గురించి తెలుసుకున్నారు.**

**ఏ సమస్య వచ్చినా మీకు అన్న, తమ్ముడు రా నేనున్నానంటూ భరోసా కల్పించారు.**

**అక్కడ పసలతుల గురించి తెలుసుకున్నారు.**

**గొల్లప్రోలు ప్రజా జ్యోతి. ప్రతినిధి. బోర శివారెడ్డి.** గొల్లప్రోలు లో శనివారం న్యూ కాలనీ మాధురి విద్యాలయ అధినేత జనసేన పార్టీ సీనియర్ నాయకులు తమ్మయ. నాయుడు పర్యటించారు. న్యూకాలనీ ప్రజలు సమస్యలను గురించి తెలుసుకున్నారు. అలాగే న్యూ కాలనీలో కుళాయి సమస్య, కరెంటు సమస్య, ఇతర సమస్యల గురించి తెలుసుకున్నారు . కడారి తమ్మయ్య నాయుడు పర్యటిస్తుండగా. ఓ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ కాంట్రాక్టర్ విధుల్లో ఉండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కి గురయ్యారని ఈ విషయం తెలిసిన సీనియర్ నాయకులు తమ్మయ్య నాయుడు న్యూ కాలనీ సందర్శించిన అనంతరం కరెంట్ షాక్ కి గురైన జ్యోతుల రమేష్ నివాసానికి వెళ్లారు. రాత్రి.7, 30జూఎ . జ్యోతుల రమేష్ ని పరామర్శించారు. అనంతరం కడారి తమ్మయ్య నాయుడు జ్యోతుల రమేష్ ఆరోగ్య పరిస్థితి. గురించి తెలుసుకొని ధైర్యం చెప్పారు. రమేష్ కు ఇన్సూరెన్స్ చేయించుకు న్నందుకు సహాయం చేస్తానని అలాగే ఎలెక్ట్రిక్ కాంట్రాక్టర్ ఉద్యోగులు కూడా పర్మినెంట్ అవకా శాలు కల్పించేలా అధికారులు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ సందరభంగా యువతకు మరియు పని చేసే కార్మికులకు భద్రత అత్యంత ముఖ్యమని , రక్షణ పరికరాలు ఉపయోగిస్తూ ఎంతో జాగ్రత్తగా పని చేయాలని కడారి తమ్మియ నాయుడు జ్యోతుల రమేష్ కు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుందని, ఎవరికైనా ప్రమాదం జరిగినప్పుడు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండమని చెప్పారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అంటే ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా నీలుస్తుందని కడారి తమ్మయ్య నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాధురి విద్యాలయ అధినేత శ్రీ కడారి తమ్మి నాయుడు , నీటి సంఘం ప్రెసిడెంట్ దువా కొండా బాబు . పిఠాపురం మార్కెట్ యాడ్ డైరెక్టర్ పెదిరెడ్ల శ్రీనివాస్ , ఐదవ వార్డ్ జనసేన ఇంచార్జ రామకృష్ణ , 8 వ వార్డు ఇన్చార్జ్ ఊటుకూరు దొరబాబు మరియు జన సైనికులు పాల్గొన్నారు.



# దీదీ చేసేవన్నీ ‘విక్టిమ్ కార్డ్’ రాజకీయాలు

బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. మమత ఎప్పుడూ బాధితురాలిగా (విక్టిమ్ కార్డు పోలిటిక్స్?) నటిస్తుంటారని ఆరోపించిన ఆయన, దీదీ ఎత్తుగడలను బంగాల్ ప్రజలు ఇప్పుడు బాగా అర్థం చేసుకున్నారని అన్నారు. శనివారం అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై ఛార్జిషీటు విడుదల చేస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. “మమత బెనర్జీ ఎప్పుడూ బాధితురాలిగా నటిస్తూ రాజకీయాలు చేస్తుంటారు. కొన్ని సార్లు ఆమె కాలు విరగ్గొట్టుకుంటారు. మరికొన్ని సార్లు తలకు కట్టుకుంటారు. కొన్ని సార్లు అనారోగ్యానికి గురవుతారు. ఆపై మళ్లీ ఎన్నికల సంఘం ముందు నిలబడి ఆ సంస్థను దూషిస్తూ నిస్సహాయతను ప్రదర్శిస్తుంటారు. కానీ ఇప్పుడు ఈ విక్టిమ్ కార్డు రాజకీయాలను బంగాల్? ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. అదే విషయాన్ని ఆమెకు చెప్పడానికి నేను ఇక్కడకు వచ్చాను. “



**ఎస్ఐఆర్ విషయంలోనూ!**

“ఇక ఎస్ఐఆర్ విషయానికి వస్తే, కేవలం బంగాల్‌లోనే న్యాయాధికారులను నియమించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి పరిస్థితి కనిపించలేదు. దీనికి కారణం ఏమిటో బంగాల్ ప్రజలకు మమతా బెనర్జీ సమాధానం చెప్పాలి. ఆమె ఎస్ఐఆర్‌పై ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఈ రోజు నేను బంగాల్ ప్రజలను అడుగుతున్నాను. దేశంలోకి చొరబడినవారు బంగాల్ భవిష్యత్?ను నిర్ణయించేందుకు మనం అనుమతించాలా నేను ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నా, ఓటర్ల జాబితా నుంచే కాదు, దేశం నుంచి కూడా చొరబాటుదారులను వెళ్లగొట్టడమే బీజేపీ పార్టీ అజెండా” అని అమిత్ షా తేల్చిచెప్పారు.

**బంగాల్‌లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే!**

‘మే 6న బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది. అంతేకాదు 45 రోజుల్లోగా సరిహద్దు వెంబడి కంచె వేయడానికి అవసరమైన భూమిని రాష్ట్ర బీజేపీ సర్కార్, కేంద్ర ప్రభుత్వానికి అందిస్తుంది. మేము కచ్చితంగా అక్రమ చొరబాట్లను అరికడతాం’ అని అమిత్? షా పేర్కొన్నారు.

బంగాల్‌లోని ఓబీసీ కేటగిరీలో 77 వర్గాలను మమతా బెనర్జీ చేర్చారు. అందులో 75 ముస్లిం వర్గాలేనని అమిత్? షా విమర్శించారు. ఇక ఇతర వర్గాలేవీ మిగిలి లేవా? ఓబీసీ హోదాను ఇకపై మతం ఆధారంగా నిర్ణయించాలా? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాదు ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగదని పేర్కొన్నారు.

**నిరుద్యోగులకు వయోపరిమితి పెంపు**

బీజేపీ అధికారంలోకి రాగానే, రిక్రూట్?మెంట్ కుంభకోణాల వల్ల ఏజ్ లిమిట్ దాటిపోయిన యువతకు 5 ఏళ్లపాటు వయోపరిమితి సడలింపు ఇస్తామని అమిత్? షా హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ హయాం పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడతామన్నారు. ముఖ్యంగా యువతకు ఎస్ఎస్?సీ నియామకాల్లో అవకాశం కల్పిస్తామని అన్నారు.

**టీఎంసీని ఓడించాలి!**

బంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి, బీజేపీ రాష్ట్ర అధ్యకుడు సమీక్ భట్టాచార్యతో కలిసి, అమిత్? షా కోల్?కతాలో టీఎంపీ ప్రభుత్వంపై శనివారం ఛార్జిషీటు విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బంగాల్ ప్రజలు భయం, విశ్వాసాల్లో ఏదో ఒకదానిని ఎంచుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. టీఎంసీ అధికారంలోకి రావడానికి అబద్ధాలు, భయం, హింస మూలాధారాలుగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. దానికి వ్యతిరేకంగా బీజేపీ 2011 నుంచి పోరాడుతోందని అన్నారు. బంగాల్? నుంచి టీఎంసీని తొలగించాలని ప్రజలను ఆయన కోరారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, బంగాల్‌లో రెండు దశల్లో అంటే ఏప్రిల్ 23, 29 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు మాత్రం మే 4న ఒకేసారి జరుగుతుంది.

# శాసన మండలి విపక్ష నేత బొత్సకు పరామర్శ

**- పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**



**విజయనగరం , ప్రజాజ్యోతి న్యూస్ :**శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణని విజయనగరంలో ఆయన స్వగృహం వద్ద మాజీ స్పీకర్ , వైకాపా రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ,తమ్మినేని సతీమణి , తోగరాం సర్పంచ్ అయినటువంటి వాణీ సీతారాం పరామర్శించారు. ఈ మధ్య కాలంలో అస్వస్థతకు గురై ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్న బొత్స యోగక్షేమాలను తమ్మినేని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి ప్రజా సేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో కార్యక్రమంలో యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్,మెంటాడ స్వరూప్ ,కోట రమణ ,గుమ్మడి రాంబాబు ,మాజీ జెడ్పీటీసీ లోలుగు శ్రీరాములు నాయుడు , బూర్జ జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు ,బూర్జ ఎంపీపీ నాగేశ్వర రావు ,మాజీ ఏ .ఎం.సి చైర్మెన్ బాడాన సునీల్,నాలుగు మండలాల కేడర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### 2026-27 ప్రథమార్థంలో రూ.8.20 లక్షల కోట్ల ప్రభుత్వ రుణాలు



ఆదాయ లోటును భర్తీ చేసేందుకు 2026-27 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబరులో డేటెడ్ సెక్యూరిటీల ద్వారా రూ.8 లక్షల కోట్లు సమీకరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆర్థిక శాఖ శుక్రవారం తెలిపింది. 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం స్థూల మార్కెట్ రుణాలు రూ.17.20 లక్షల కోట్లుగా ఉండాలి. బడ్జెట్ సమర్పణ తర్వాత జీ-సెక్‌ల మార్పుల కారణంగా, స్థూల మార్కెట్ రుణాలు రూ.16.09 లక్షల కోట్లకు తగ్గాయి. ఈ రూ.16.09 లక్షల కోట్లలో రూ.8.20 లక్షల కోట్లను (51%) ప్రథమార్థంలో డేటెడ్ సెక్యూరిటీల జారీ ద్వారా సమీకరించనున్నారు. ఇందులో రూ.15,000 కోట్ల విలువైన సార్వభౌమ హరిత బాండ్లు కూడా ఉంటాయి. ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతంగా ఉంచేందుకు, రూ.17.2 లక్షల కోట్ల రుణాలు తీసుకోనున్నట్లు బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వాస్తవ గణాంకాల ప్రకారం.. 2026-27లో ద్రవ్యలోటు రూ.16.9 లక్షల కోట్లుగా ఉండొచ్చని అంచనా వేశారు. డేటెడ్ సెక్యూరిటీల ద్వారా, నికర మార్కెట్ రుణాలు రూ.11.7 లక్షల కోట్లుగా ఉండొచ్చని భావించారు. మిగిలిన నిధులు చిన్న మొత్తాల పొదుపు పథకాలు, ఇతర వనరుల నుంచి వస్తాయని అంచనా.

### భారత్‌లో నోకియా లేఆఫ్‌లు!




అంతర్జాతీయ పునర్నిర్మాణ పథకంలో భాగంగా, మనదేశంలోనూ కొందరు ఉద్యోగులకు లేఆఫ్ చేపట్టడానికి నోకియా సిద్ధమవుతోందని సమాచారం. 2026లో పునర్నిర్మాణ ప్రక్రియ చేపడతామని కంపెనీ గతేడాది నవంబరులో ప్రకటించింది. ఇందులో భాగంగా కంపెనీని నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మొబైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే రెండు విభాగాలుగా సరళీకరిస్తారు. మిగతా వ్యాపారాలన్నిటినీ పెట్టుబడుల ఉపసంహరణ లేదా సమీక్ష నిమిత్తం విడదీస్తారు. ప్రపంచవ్యాప్తంగా సంస్థకు 74,100 మంది ఉద్యోగులుండగా.. అందులో 20% వరకు కోతలుండొచ్చన్న అంచనాలున్నాయి. భారత్‌లోనూ అదే స్థాయిలో లేఆఫ్ చేయొచ్చని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల వార్తా సంస్థ ఒకటి పేర్కొంది. నోకియా ఇండియా కంట్రీ హెడ్‌గా ఉన్న తరుణ్ చాబ్రా నిష్క్రమణ నేపథ్యంలో, ఏప్రిల్ 1 నుంచి ఇండియా కంట్రీ బిజినెస్ లీడర్‌గా సమర్ మిత్తల్, ఇండియా కంట్రీ మేనేజర్‌గా విభా మెహ్రా నియమితులు కానున్నారని నోకియా సీఈఓ జస్టిన్ హోటర్డ్ ప్రకటించారు. మనదేశంలో నోకియా శాశ్వత ఉద్యోగుల సంఖ్య 2024లో 17,270 కాగా, గతేడాది 17,708కు పెరిగింది. ఈ ఏడాది మాత్రం ఉద్యోగ కోతలకు అవకాశం ఉందని అంచనా.

# కరిగిపోతున్న విదేశీ మారకం నిల్వలు




దేశ ఆర్థిక వ్యవస్థకు, అంతర్జాతీయ వాణిజ్య చెల్లింపులకు అత్యంత కీలకమైన విదేశీ మారక నిల్వలు అమాంతం కరిగిపోతున్నాయి. ఆర్‌బిఐ గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి 20తో ముగిసిన వారం రోజుల్లోనే ఏకంగా 11.413 బిలియన్ డాలర్ల (రూ.1 లక్ష కోట్ల పైగా) నిల్వలు కరిగిపోయి 698.346 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం వారంలోనూ 7.052 బిలియన్లు హరించుకుపోయి 709.759 బిలియన్లుగా నమోదయ్యాయి. ఫిబ్రవరి 27 నాటికి 728.498 బిలియన్ డాలర్లతో ఆల్‌టైం గరిష్టానికి చేరిన నిల్వలు పశ్చిమాసియాలోని యుద్ధంతో అమాంతం పడిపోతున్నాయి. కేవలం రెండు వారాల వ్యవధిలోనే దాదాపు 18 బిలియన్ డాలర్లకు పైగా నిల్వలు తగ్గిపోవడంతో దేశ దిగుమతి సామర్థ్యంపై, అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపనుంది. ఊహించని రీతిలో వరుసగా పతనం కావడం ఆర్థిక నిపుణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మారకం నిల్వల్లో ప్రధానమైన ఫారిన్ కరెన్సీ ఆస్తులు మార్చి 20తో ముగిసిన వారంలో 2.127 బిలియన్ డాలర్లు క్షీణించి 557.695 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. బంగారం నిల్వలు 13,495 బిలియన్ డాలర్లు తగ్గి 117.186 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద ఉన్న స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 65 మిలియన్ డాలర్లు తగ్గి 18.632 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఐఎంఎఫ్ వద్ద భారత రిజర్వ్ స్థాయిలు మాత్రం 19 మిలియన్ డాలర్లు పెరిగి 4.833 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ భారీ పతనానికి ప్రధానంగా బంగారు నిల్వల విలువలో వచ్చిన 13.495 బిలియన్ డాలర్ల భారీ కోత కారణమని రిజర్వ్ బ్యాంక్ గణాంకాలు చెబుతున్నాయి. ఒకవైపు పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో చమురు ధరలు మండిపోతుంటే, మరోవైపు మన వద్ద ఉన్న నిల్వలు ఇలా వేగంగా తగ్గిపోవడం రూపాయి విలువను మరింత పాతాళానికి నెట్టే ప్రమాదం ఉంది. ఇప్పటికే డాలర్‌తో రూపాయి 95 చేరువలో ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోగా.. రూపాయిని కాపాడుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న అస్త్రాలు తగ్గిపోతున్నాయనే సంకేతాలు ఈ గణాంకాలు ఇస్తున్నాయి. విదేశీ మారకం నిల్వల క్షీణత పరిస్థితి కొనసాగితే దిగుమతుల వ్యయం పెరిగి, దేశంలో నిత్యావసరాల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరే అవకాశం ఉంది. విదేశీ నిల్వలలో వేగవంతమైన పతనం గనుక అదుపులోకి రాకపోతే రాబోయే రోజుల్లో భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## రికార్డు స్థాయిలో రూపాయి పతనం



భారతీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ పడిపోతూ ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికన్ డాలర్ బలోపేతం కావడం, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావంతో రూపాయి విలువ చారిత్రక కనిష్టానికి పడిపోయింది. శుక్రవారం ట్రేడింగ్‌లో ఒక్కరోజే భారీగా క్షీణించి, ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూ.94.82 వద్దకు చేరుకుంది. గతకొన్ని రోజులుగా డాలర్‌తో పోలిస్తే 93-94 మధ్య ఊగిసలాడుతున్న రూపాయి, నేడు ఒక్కసారిగా 86 పైసల మేర పతనమై 94.82 స్థాయిని తాకింది. ఈ ఏడాది (2026) ప్రారంభం నుండి రూపాయి సుమారు 5 శాతం మేర క్షీణించడం గమనార్హం.ఇరాన్, అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా చమురు సరఫరాకు ఆటంకం కలుగుతుందనే భయం మార్కెట్లను వెంటాడుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 110 డాలర్ల మార్కును దాటడం భారత్ లాంటి దిగుమతి దేశాల కరెన్సీపై ఒత్తిడి పెంచుతోంది. చమురు ధరలు పెరగడంతో మన దేశ దిగుమతి వ్యయం భారీగా పెరిగి, కరెన్సీ నిల్వలపై ప్రభావం చూపుతోంది. భారత స్టాక్ మార్కెట్ల నుండి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఈఎఐ) తమ నిధులను వెనక్కి తీసుకోవడం కూడా రూపాయి బలహీనపడటానికి కారణమైంది. రూపాయి విలువ పడిపోవడం వల్ల విదేశాల నుండి దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరగనున్నాయి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ముడిచమురు, వంట నూనెల ధరలు పెరిగే అవకాశం ఉండటంతో ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడిపై భారం పడే ప్రమాదం ఉంది.

## వాట్సప్‌లో డ్యూయల్ అకౌంట్ సదుపాయం

మెటాకు చెందిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సప్, పలు కొత్త ఫీచర్లను శుక్రవారం ప్రకటించింది. ఇకపై ఐఫోన్ వినియోగదారులు ఒక ఫోన్‌లో, ఒకేసారి రెండు వాట్సప్ ఖాతాలు నిర్వహించుకోవచ్చు. దీంతో పాటు ఫోటో ఎడిటింగ్, మెసేజ్ డ్రాఫ్టింగ్ కోసం కొత్త కృత్రిమ మేధ (ఏఐ) టూల్స్‌నూ సంస్థ తీసుకొచ్చింది. ఇప్పటివరకు ఆండ్రాయిడ్ మొబైల్ వినియోగదారులకే 'టూ అకౌంట్స్, వన్ ఫోన్' ఫీచర్ అందుబాటులో ఉండగా.. ఇప్పుడు ఐఓఎస్ ప్లాట్‌ఫాం పైనా అందుబాటులోకి రానుంది. వ్యక్తిగత, వృత్తిపర సంభాషణలను నిర్వహించడానికి వినియోగదారులు రెండు వేర్వేరు ఫోన్లు వినియోగించాల్సిన అవసరం ఇకపై ఉండదని వాట్సప్ తమ బ్లాగ్‌లో పేర్కొంది. యాప్ కింద భాగంలో కనిపించే ప్రొఫైల్ పిక్చర్ ద్వారా ప్రస్తుతం ఏ ఖాతా యాక్టివ్‌గా ఉందో వినియోగదారులు గుర్తించొచ్చు. జనరేటివ్ ఏఐ ట్రెండ్‌కు అనుగుణంగా, వాట్సప్ నేరుగా చాట్‌లలో 'మెటా ఏఐ'ను అనుసంధానిస్తోంది. వినియోగదారులు ఇకపై మెటా ఏఐ ఉపయోగించి ఫోటోలను టచ్-అప్ చేయడం, అనవసరమైన అంశాలను తొలగించడం, బ్యాక్‌గ్రౌండ్ మార్చడం లేదా ఫోటో పంపే ముందు వివిధ స్టైల్స్ వాడటం వంటివి చేయొచ్చు. సంభాషణ సందర్భాన్ని బట్టి సమాధానాలను 'ఏఐ రైటింగ్ హెల్ప్' ఫీచర్ సూచిస్తుంది. ఏఐ టూల్స్ వల్ల భద్రతాపరమైన ఆందోళనలు తలెత్తవని, వినియోగదారుల చాట్‌లు పూర్తి 'ప్రైవేట్'గా ఉంటాయని వాట్సప్ స్పష్టం చేసింది. మెటా ఏఐ కొత్త ఫీచర్లు వినియోగదారులందరికీ వెంటనే అందుబాటులోకి రాకపోవచ్చని కంపెనీ తెలిపింది.

## స్పోర్ట్స్

# పడిక్కల్ ఊచకోత.. ఆరంభ పోరులో సన్‌రైజర్స్ ఓటమి!



ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఓటమి తప్పలేదు. భారీ స్కోర్ల మ్యాచ్‌లో దేవ్‌దత్ పడిక్కల్(61), విరాట్ కోహ్లీ(69 నాటౌట్)ల మెరుపులతో ఆర్సీబీ జయకేతనం ఎగురవేసింది. హైదరాబాద్ నిర్దేశించిన 202పరుగుల ఛేదనలో ఆరంభంలో ఫిలిప్ సాల్ట్(8) ఔటైనా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ పడిక్కల్ సునామీలా విరుచుకుపడ్డాడు. రజత్ పాటిదార్(31) ధనాధన్ ఆటకు కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్ తోడవ్వగా ఆర్సీబీ అలవోకగా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. పంతొమ్మిదో సీజన్ ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ పంజా విసిరింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీ భారీ లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. కొండంత ఛేదనలో దేవ్‌దత్ పడిక్కల్(61) ఊచకోతకు విరాట్ కోహ్లీ(69 నాటౌట్) క్లాస్ బ్యాటింగ్ తోడవ్వగా సన్‌రైజర్స్ బౌలర్లు బేజారయ్యారు. చిన్నస్వామి స్టేడియంలో పడిక్కల్, కోహ్లీ మెరుపులతో లక్ష్యం కరుగుతూ పోయింది. మూడో వికెట్‌కు పడిక్కల్‌తో 28 బంతుల్లోనే యాభై రన్స్ పిండుకున్న విరాట్ ఆ తర్వాత రజత్ పాటిదార్(31)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. మలింగ ఓవర్లో దూబే క్యాచ్‌తో పటిదార్ ఔటవ్వగా.. ఆ తర్వాతి బంతికే జితేశ్ శర్మ(0) సైతం వెనుదిరిగాడు. అయినా కోహ్లీ ఉండడంతో ఆర్సీబీ జట్టు కూల్‌గా ఉంది. హర్షల్ పటేల్ ఓవర్లో సిక్సర్, ఫోర్, ఫోర్ బాదిన కోహ్లీ జట్టును గెలిపించాడు. 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకున్న బెంగళూరు అదిరే బోణీ కొట్టింది. బౌలర్ల వైఫల్యంతో కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ఇషాన్ ఓటమిని ఎదుర్కొన్నాడు.

**ఇషాన్, అనికేత్ దంచేయగా**

పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరులో టాస్ ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆదిలో తడబడినా కోలుకుంది. టాపార్డర్ విఫలమైన చోట ఇషాన్ కిషన్(80 :38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. హెన్రిచ్ క్లాసెన్(31) జతగా 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన ఇషాన్ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. అనంతరం అనికేత్ వర్మ(43: 18 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) నేనున్నాగా అంటూ తనమార్క్ విధ్వంసంతో ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇషాన్, అనికేత్ మెరుపులతో ఆరెంజ్ ఆర్మీ ప్రత్యర్థికి 202 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

## ఐపీఎల్ మ్యాచ్‌లపై నిషేధం ఎత్తేసిన బంగ్లాదేశ్.. తీపి కబురుకు కారణమిదే..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సందడికి తెరలేవనున్న వేళ బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమదేశంలోని క్రికెట్ అభిమానులకు తీపి కబురు చెబుతూ.. ఐపీఎల్ మ్యాచ్‌లపై నిషేధాన్ని ఎత్తేసింది. భారతదేశంతో దౌత్య సంబంధాలు పునరుద్ధరణలో భాగంగా బంగ్లాదేశ్ కొత్త సర్కార్ ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారాలకు ఆమోద ముద్ర వేసింది. ఈ విషయాన్ని శనివారం సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి జహీర్ ఉద్దీన్ స్వప్నన్ వెల్లడించారు. భారత్‌తో క్రికెట్ సంబంధాల పునరుద్ధరణకు నిరీక్షిస్తున్న బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆ దిశగా తొలి అడుగు వేసింది. రెహమాన్ తారీఖ్ సారథ్యంలోని కొత్త సర్కార్ ఐపీఎల్ ప్రసారాలపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసింది. ఆ దేశ సమాచార శాఖ మంత్రి జహీర్ ఉద్దీన్ స్వప్నన్ ఈ విషయాన్ని అధికారంగా ప్రకటించారు. 'ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేయాలని ఏ ఒక్క టీవీ ఛానెల్ యాజమాన్యం మాకు దరఖాస్తు ఇవ్వలేదు. రాజకీయాలతో క్రికెట్‌ను ముడిపెట్టడం మాకు నచ్చదు. ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారం అంశాన్ని మేము వాణిజ్య కోణంలో చూస్తున్నాం. ఏ ఛానెల్ వారైనా ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారాల అనుమతి కోరితే.. మేము అంగీకరిస్తాం. మేము ఎవరినీ ఐపీఎల్ ప్రసారం చేయకుండా అడ్డుకోం. స్టార్ స్పోర్ట్స్ సంస్థ ప్రసారం చేయాలనుకుంటే వారికి అభ్యంతరం చెప్పం. అలాగనీ కచ్చితంగా ఐపీఎల్ మ్యాచ్‌లను టెలికాస్ట్ చేయాలని మేము ఎవరినీ బలవంతం చేయం' అని మీడియా సమావేశంలో జహీర్ ఉద్దీన్ వెల్లడించారు.

## ఇంగ్లండ్ క్రికెట్‌కు భారీ దెబ్బ



ఇంగ్లండ్ క్రికెట్‌కు భారీ దెబ్బ తగిలింది. ఆ దేశ టెస్ట్ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ కొంతకాలం? ప్రొఫెషనల్ క్రికెట్‌కు దూరంగా ఉండనున్నాడు. త్వరలో ప్రారంభం కానున్న కౌంటీ సీజన్‌కు ముందు ఈ వార్త వెలువడింది. స్టోక్స్ కౌంటీ జట్టు (డర్హామ్) కోచ్ ర్యాన్ క్యాంప్‌బెల్ ఈ విషయాన్ని వెల్లడించాడు. అతని మాటల్లో.. స్టోక్స్ త్వరలో ప్రారంభం కానున్న కౌంటీ సీజన్‌కు అందుబాటులో ఉండాల్సింది. కానీ వైద్యులు అతనికి అనుమతి ఇవ్వలేదు. జూన్‌లో న్యూజిలాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు కూడా అతను అందుబాటులో ఉండవపోవచ్చు. క్యాంప్‌బెల్ ఇచ్చిన ఈ సమాచారం మేరకు స్టోక్స్ సమీప భవిష్యత్తులో క్రికెట్ ఆడటం కష్టమేనని స్పష్టమవుతుంది. స్టోక్స్ ఇటీవల నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు బంతి ముఖానికి తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. దీని వల్ల అతని ముఖానికి శస్త్రచికిత్స కూడా జరిగింది. గాయమైన ముఖంతో స్టోక్స్ పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరలైంది. స్టోక్స్ చివరిగా జనవరి 8న సిడ్నీలో జరిగిన యాషెస్ టెస్ట్‌లో ఆడాడు. ఆ మ్యాచ్‌కు ముందు కూడా అతను గాయపడ్డాడు. వరుస గాయాలు అతని కెరీర్‌ను సందిగ్ధంలో పడేశాయి. స్టోక్స్ వ్యక్తిగతంగా, నాయకుడిగా విఫలం కావడంతో ఇంగ్లండ్ ఇటీవలి యాషెస్ సిరీస్‌ను 1-4తో కోల్పోయింది. ఈ దారుణ పరాభవం తర్వాత కూడా ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు స్టోక్స్‌ను టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించుకుంది. అయితే, తాజా గాయం స్టోక్స్ కెరీర్‌ను ప్రశ్నార్థకంగా మార్చేసింది. ఆటకు దూరంగా ఉన్నా, స్టోక్స్ ఇంగ్లండ్ క్రికెట్‌కు తన వంతు సహకారం అందిస్తూనే ఉన్నాడు. ఇంగ్లండ్ లయన్స్ జట్టుకు అతను కోచ్‌గా సేవలందిస్తున్నాడు.





# పెళ్లి తర్వాత కూడా తగ్గని జోరు... పాన్ ఇండియా రాణిగా రష్మిక హవా!

నేషనల్ క్రష్ రష్మిక మంధాన ప్రస్తుతం తన కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వ్యక్తిగత జీవితంపై ఎన్ని ఊహాగానాలు వచ్చినా, సినిమాల విషయంలో మాత్రం ఆమె ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదని తన వరుస ప్రాజెక్టులతో క్లారిటీ ఇస్తుంది. సాధారణంగా హీరోయిన్లు పెళ్లి తర్వాత కెరీర్ వేగం తగ్గించుకుంటారు. కానీ రష్మిక మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు దూసుకెళ్తోంది. ప్రస్తుతం రష్మిక చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే, రాబోయే రెండేళ్లు బాక్సాఫీస్ వద్ద ఆమె ఆధిపత్యం కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో ఆమె క్రేజ్ గణనీయంగా పెరిగింది. ఇప్పటికే పుష్ప3లో శ్రీవల్లి పాత్రతో మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. సుకుమార్ దర్శకత్వంలో, అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అంతేకాదు, అల్లు అర్జున్– అట్లీ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కూడా రష్మిక పేరు వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయితే ఐకాన్ స్టార్‌తో ఆమెకు హ్యాట్రిక్ మూవీ అవుతుంది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా రష్మిక జోరు తగ్గడం లేదు. యానిమల్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్న ఆమె, దాని సీక్వెల్ యానిమల్ పార్క్‌లో మరోసారి గీతాంజలి పాత్రలో కనిపించనుంది. ఇందులో రణ్‌బీర్ కపూర్‌తో కలిసి ఆమె నటనపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇక 'కాక్టెయిల్ 2' వంటి ప్రాజెక్టులతో హిందీ ప్రేక్షకులను మరోసారి అలరించేందుకు సిద్ధమవుతోంది. గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాకుండా, రష్మిక ఇప్పుడు విభిన్న కథలతో ముందుకు వస్తోంది. 'మైసా', 'రణబాలి' వంటి చిత్రాల్లో కొత్త తరహా పాత్రలతో తన నటనలోని మరో కోణాన్ని చూపించనుంది. ప్రత్యేకంగా 'రణబాలి'లో విజయ్ దేవరకొండతో కలిసి నటించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. పెళ్లి తర్వాత కెరీర్ స్లో అవుతుందని అనుకునే ట్రెండ్‌ను రష్మిక పూర్తిగా మార్చేస్తోంది. భారీ సినిమాలు, పాన్ ఇండియా ప్రాజెక్టులు, విభిన్న పాత్రలు కలిసి ఆమెను ఇండియన్ సినిమా టాప్ హీరోయిన్‌గా నిలబెడుతున్నాయి. ఏది ఏమైన , స్టార్‌డమ్ తగ్గకుండా, మరింత ఎత్తుకు తీసుకెళ్లే దిశగా రష్మిక ముందుకు సాగుతోంది. రాబోయే కాలంలో బాక్సాఫీస్‌ను షేక్ చేసే సినిమాలతో ఆమె పేరు మరింత మోగడం ఖాయంగా కనిపిస్తోంది

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పెళ్లి తేదీ ఖరారు

టాలీవుడ్‌లో ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. యంగ్ హీరోలు వరుసగా బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పేస్తూ ప్రేమించిన వారితో ఏడడుగులు వేస్తున్నారు. ఇటీవల విజయ్, దేవరకొండ, రష్మిక ప్రేమ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. అలాగే అల్లు శిరీష్ కూడా తన ప్రియురాలు నయనిక పెద్దల సమక్షంలో ఒక్కటయ్యారు. ఇక ఇప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన ప్రియురాలు కావ్యను త్వరలోనే పెళ్లాడబోతున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల ఆయన కావ్యను సోషల్ మీడియాలో పరిచయం చేయడంతో అది నిశ్చితార్థం అని అందరూ భావించారు. కానీ, అది కేవలం పరిచయం మాత్రమేనని, అసలైన వేడుకలు ఇప్పుడే మొదలవ్వబోతున్నాయని క్లారిటీ ఇచ్చారు. తాజా సమాచారం ప్రకారం, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ – కావ్యల నిశ్చితార్థం ఏప్రిల్ 5న ఘనంగా జరగనుంది. ఆ వెంటనే ఏప్రిల్ 29న వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారని టాక్. అయితే, టాలీవుడ్ సెలబ్రిటీలందరూ విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ అంటూ హంగామా చేస్తుంటే, సాయి శ్రీనివాస్ మాత్రం అందుకు భిన్నంగా తిరుపతిలో చాలా సింపుల్‌గా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకోవడం విశేషం. కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరగనున్నట్లు తెలుస్తోంది. ఇక తిరుపతిలో పెళ్లి ముగిసిన తర్వాత, మే 1న హైదరాబాద్‌లో టాలీవుడ్ సినీ ప్రముఖుల కోసం ఒక భారీ రిసెప్షన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సినీ ఇండస్ట్రీలోని పెద్దలందరినీ ఈ వేడుకకు ఆహ్వానించనున్నారట. నిన్న మొన్నటి వరకు విజయ్ దేవరకొండ, అల్లు శిరీష్ పెళ్లిళ్ల ముచ్చట్లతో బిజీగా ఉన్న నెటిజన్లు, ఇప్పుడు సాయి శ్రీనివాస్ పెళ్లి వార్త విని "ఇదేం సడెన్ ట్విస్ట్ సామీ!" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా బెల్లంకొండ వారసుడు కూడా ఒక ఇంటివాడు కాబోతుండటంతో బెల్లంకొండ అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




# ఓటీటీలోకి రాబోతున్న సుహాస్ 'హే బల్వంత్'

కలర్ ఫొటో, రైటర్ పద్మభూషణ్ వంటి చిత్రాలతో తన నటనకు మంచి మార్కులు కొట్టేసిన సుహాస్, ఇటీవల 'హే బలవంత్' చిత్రంతో థియేటర్లలో సందడి చేశారు. ఫిబ్రవరి 20న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించడమే కాకుండా, విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు ఈ మూవీ డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకుంది. థియేటర్లలో మిస్ అయిన వారందరి కోసం జీ5 ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చింది. మార్చి 31 నుండి 'హే బలవంత్' సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఈ చిత్రం అందుబాటులో ఉండనుంది. సుహాస్ నటనకు తోడు శివాని నాగరం అందం, అభినయం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమాలో సీనియర్ నటుడు నరేష్, కమెడియన్ సుదర్శన్ కీలక పాత్రలు పోషించారు. కథ అంతా చాలా సహజంగా, కామెడీ ప్రధానంగా సాగడంతో ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమాపై ఆసక్తి చూపిస్తున్నారు. సమ్మర్ హాలిడేస్ మొదలవుతున్న క్రమంలో, ఇంటిల్లి పాదీ కలిసి నవ్వుకోవడానికి ఇదొక మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. థియేటర్లలో కంటే ఓటీటీలో సుహాస్ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తుంది, కాబట్టి 'హే బలవంత్' కూడా డిజిటల్ ప్లాట్‌ఫామ్ పై రికార్డులు క్రియేట్ చేసే అవకాశం ఉంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,